సంపుటం 12 సంచిక 188 రిజిస్టర్ నం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

18-7-1959 హైదరాబాద్ శుక్రవారం సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ 4 పేజీలు 7 నయాపైసలు

అమెరికను ఉక్కు పరిశ్రమ స్తంభన

న్యూయార్కు, జులై 17: అమెరికన్ ఉక్కు పరిశ్రమను స్తంభింపజేస్తూ సమ్మె పార్శ్వం చివరకి చేరి మూడు రోజులయినా యీ సమ్మె త్వరలో అంతమయ్యే సూచనలేవీ కన్పించడములేదు. దీని ప్రభావం యితర పరిశ్రమలపై కన్పిస్తున్నది.

ఉక్కు పరిశ్రమలోగల సకల పనివారలు సమ్మెలో ఉన్నందువల్ల రైళ్ళు, లారీ, బోగీలను, ఖనిజములను, కలద్వారా రవాణా చేసే పరిశ్రమలోని వేలకొలది కార్మికులు పనిచేసుకుండా అయినది.

జంట నగరాలలో మొహర్రం పండుగ

హైదరాబాద్, జులై 17: హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో మొహర్రం పండుగ యథాప్రకారం జరుపబడినది. వేలాది వ్యక్తులు యీ వేడుకలో పాల్గొన్నారు. హైదరాబాద్ నగరంలో పండుగపై కట్టి పీర్లు ఊరేగింపు తీయబడినది. ఫలక్‌నుమా వేలివద్ద నిజాం, తన కుటుంబ సభ్యులు, యితర పరివారంతో యీ పీర్లని చూచాడు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవనంనుండి రాష్ట్ర గవర్నర్ కమ్ సిక్సవాన్ చారి సతీమణి యీ వేడుకను తిలకించారు.

కేరళ సమస్యపై కేంద్రంపైఖరి స్పష్టం కావలసిన పద్ధతి

మళ్ళీ ఎన్నికలు జరపాలనడం కేంద్ర జోక్యమే

కాంగ్రెసు అధిష్ఠానవర్గ తీర్మానం అవాంఛనీయమైనదని కమ్యూనిస్టుపార్టీ జాతీయకౌన్సిల్ తీర్మానం: పరస్పర చర్చలే మార్గం

త్రివేంద్రం, జులై 17

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ ఒక తీర్మానంలో మధ్యలో మళ్ళీ సాధారణ ఎన్నికలు జరగాలనే కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వెలిబుచ్చడం అవాంఛనీయమని పేర్కొన్నది.

జాతీయ కౌన్సిల్ నాల్గు రోజుల సమావేశాలు నిన్నటితో ముగియడంతో ఆ తీర్మానం నేడు విడుదల చేయబడింది.

కేరళ ప్రభుత్వం చాలా ఓర్పుతో వ్యవహరిస్తున్నా ప్రభుత్వం బలప్రయోగం చేయకతప్పని పరిస్థితి ఏర్పడినదని పేర్కొంటూ ప్రస్తుత వివాద పరిష్కారానికి ఉభయ వర్గాలమధ్య చర్చలు జరగాలని ఆ తీర్మానం మాచిస్తున్నది.

"కాంగ్రెసు ఎత్తుగడలకు" లొంగిపోయి యీ ఉద్యమంలో చేరిన ప్రజాస్వామ్య శక్తులు, యితర ప్రతిపక్షాలు కేరళ ప్రభుత్వం గైకొన్న వైఖరిని కాంగ్రెసు యితర ప్రతిపక్షాలూ ఆమోదించేటట్లు ప్రధాని నెహ్రూ, కాంగ్రెసు అధిష్ఠానవర్గంపై ఒత్తిడితేవడానికి తమ ఆందోళనను కొనసాగించాలని ఆ తీర్మానంలో కోరుతున్నది. తాము చాల జాగ్రత్తగాఉంటే కేంద్ర జోక్యం అవకాశాలు సన్నగిల్లుతాయి.

జులై 1వ కేరళలో మళ్ళీ ఎన్నికలు జరగాలనడం ప్రజాస్వామ్యం ముసుగులో కేంద్ర జోక్యం క్రిందికే వస్తుందంటూ కేంద్ర కార్యవర్గం చేసిన తీర్మానాన్ని జాతీయ కౌన్సిల్ ఆమోదించినది.

దీనివలన ఓటర్లకు కేరళ ప్రభుత్వంచేసిన వాగ్దానాలు, ఆర్థిక, సాంఘిక సంస్కరణలు అమలుజరపడంనిరోధించబడాలనేదే ఆందోళన లక్ష్యమని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

మళ్ళీ ఎన్నికలు జరగాలనడం హింసాత్మక ఆందోళనకు, కేంద్రజోక్యం తెచ్చిరింపులకు కేరళ ప్రభుత్వం లొంగిపోవాలనే వారి ఎత్తుగడ అని ఆ తీర్మానం పేర్కొన్నది. గత కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు ప్రభుత్వాలు పాడుచేసిన పరిపాలనా యంత్రాంగంలోని లోపాల్ని అలాగే ఉంచడానికికూడ మళ్ళీ ఎన్నికలుజరగడం దోహదంచేయును. కేరళ ప్రజలకు కమ్యూనిస్టు ప్రభుత్వమే కొంత ఆశాభావాన్ని కలిగించినది.

కాంగ్రెసేతర పురోగామి ప్రభుత్వాన్ని సహించలేక పోవడమే మళ్ళీ ఎన్నికలు జరగాలనే కాంగ్రెసు అధిష్ఠానవర్గం వారి వైఖరికి కారణమని ఆ తీర్మానంలోఉంది. కాంగ్రెసు అధిష్ఠానవర్గం కాంగ్రెసు ప్రభుత్వాలకు ఒక విధానం కాంగ్రెసేతర ప్రభుత్వాలకు మరో విధానాన్ని అనుసరిస్తున్నదని వివరించబడింది.

ఒకరి అభిప్రాయాల్ని ఒకరుతెలుసుకొని మంచిని గ్రహించి వ్యవహరించడానికి కూలంకషంగా చర్చలు జరగడమే నేటి పరిస్థితికి పరిష్కార మార్గమని యీ తీర్మానంలో పేర్కొనబడింది.

కేరళ ప్రభుత్వానికి అనుకూలంగా ప్రదర్శనలు

నిన్న కేరళ ప్రభుత్వానికి అనుకూలంగా పెద్ద పెద్ద ప్రదర్శనలు యిక్కడ జరిగినవి. ఆగస్టు 8వ తేదీన ఢిల్లీలో కూడ అట్టి ప్రదర్శనల్ని జరిపించాలని కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ నిర్ణయించినది.

అజయఘోష్ వివరణ

పార్టీ సమావేశానంతరం ప్రభుత్వాన్ని బలపర్చే నిమిత్తం నిన్న త్రివేంద్రంలో జరిగిన బహిరంగ సభలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ ప్రసంగిస్తూ రాయబారాలతో సమస్యను

[4వ పేజీ చూడుడు]

బిల్డింగ్ కూలి నల్గురి దుర్మరణం

బొంబాయి, జులై 17

బొంబాయి నగరంలోని వాడ్యా కేంద్రమగు కాల్బాదేవి ప్రాంతంలో ఒక పాత బిల్డింగ్‌లో కొంత భాగం కూలిపడగా నలుగురు మరణించారు.

సురార్జీదేశాయికి నల్ల జెండాల ప్రదర్శన

అహ్మదాబాద్, జులై 17

కేంద్రార్థికమంత్రి మురార్జీదేశాయి నేటి ఉదయం ఇక్కడికి రెండురోజుల సుఖాంతై వచ్చినప్పుడు రైల్వేస్టేషన్ వద్ద మహా గుజరాత్ జనతా పరిషత్ వాలంటీర్లు దాదాపు రెండు వందల మంది నల్లజెండాల ప్రదర్శించారు. పోలీసులు ఈ ప్రదర్శనలవలన అవాంఛనీయమయిన సంఘటనలు జరుగకుండా తగుకట్టుదిట్టాలు చేశారు.

అస్సాం గవర్నర్ ఆరోగ్యం

షిల్లాంగ్, జులై 17

అస్సాం గవర్నర్ వయ్యద్ ఫజల్ అలి ఆరోగ్య పరిస్థితి తిరిగి క్షీణించినది. రెండు కాళ్ళలోను తీవ్రంగా నొప్పులు ప్రారంభమైనవి. పలువురు డాక్టర్లు వీరి చికిత్సలో నిమగ్నులై ఉన్నారు.

కేరళ ప్రభుత్వంతో రాజీ ప్రస్తావన లేదు

నంబూద్రిపాద్ మంత్రివర్గం రాజీనామా యివ్వాలి, లేదాకేంద్రం జోక్యం కల్పించుకోవాలని శ్రీ మన్నాత్ పద్మనాభన్

న్యూఢిల్లీ, జులై 17

కేరళ ఉద్యమాన్ని నిర్వహిస్తున్న విమోచన సమర సమితి నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ కేరళ పరిస్థితిని కేంద్ర మంత్రులకు తదితరులకు తెలియజేయడానికి, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలకు తమఉద్యమ లక్ష్యాన్ని వివరించి చెప్పడానికి ఉద్దేశించి త్రివేంద్రంనుండి బయల్దేరి నేడు ఇక్కడకు వచ్చారు.

ఆయన విమానాశ్రయంలో అనుచారుల సహాయంతో విలేఖరులు ప్రశ్నలకు జవాబిచ్చారు. 82 సంవత్సరాల వయస్సుగల పద్మనాభన్‌కు వాజ్పాయ్ ఎం-పి, ఢిల్లీ డిప్యూటీ మేయర్ తోసహా జనసంఘనాయకులు చాలమంది స్వాగతమిచ్చారు. తిరువాన్కూర్-కొచ్చిన్‌లో మాజీ కాంగ్రెసు మంత్రి వేలాయుధన్ నాయర్, శ్రీ ఎం-సి- తెరియన్ కూడ ఆయనవెంట ఉన్నారు.

కమ్యూనిస్టుపార్టీ రాజీనామాఇవ్వనంటుంది గదా మీ కార్యక్రమమేమిటని ప్రశ్నించగా కేంద్రప్రభుత్వము కేరళలో రాజ్యాంగవిరుద్ధమయిన పరిపాలనలేదని భావిస్తుందనవచ్చుననీ, అది పరిశీలనకే వదలి బడవచ్చునని, తప్పుల్ని సరిచేయడం కేంద్రప్రభుత్వ కర్తవ్యం. ఈ విషయాన్ని కేంద్రానికి నచ్చచెబుతానని ఆయనన్నారు.

కేరళ ప్రభుత్వం రాజీనామాఇవ్వాలని కేరళ ప్రజలు కోరుతున్నారనీ, కేరళలో పరిస్థితి పరిపాలన ఉంటేట్లు చూడవలసిన బాధ్యత కేంద్రానికున్నదనీ ఆయనన్నారు.

అయన రాష్ట్రపతి, ప్రధాని, ఇతర మంత్రులు కొందరిని కలుసుకోగలరు.

త్రివేంద్రం నుండి బయలుదేరేముందాయన నిన్న ఒక ప్రకటనచేస్తూ కేరళ ఉద్యమంపై దుష్ప్రచారాన్ని నిరోధించడానికి వృత్తి చేయగలనన్నారు. ఆందోళనను విస్తృతంగా జరపవలసిందిగా రాష్ట్రప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత లోయంబత్తూరులో విలేఖరులతో ముచ్చటిస్తూ కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంతో రాజీకివచ్చే అవసరమే లేదన్నారు, నంబూద్రిపాద్ మంత్రివర్గం రాజీనామా చేయాలనీ లేకుంటే కేంద్రం జోక్యంకల్పించుకోవాలని అన్నారు. 80 శాతంప్రజలు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు.

పెంగుళూరులో మాట్లాడుతూ కేరళలో ఆందోళన నిన్న గిల్టిపోతున్నదనే ముఖ్యమంత్రి అభిప్రాయాన్ని ఖండించారు-

నిన్న బొంబాయిలో విలేఖరులతో ముచ్చటిస్తూ కూడ అదే చెప్పారు. కేరళ నిజ పరిస్థితిని కేంద్ర నాయకులకు వివరిస్తానన్నారు. నేటి ఉదయం విమానంలో ఢిల్లీకి బయలు దేరారు.

ప్రణాళికా నిర్వహణలో ప్రజా సహకారం అవసరం

గుంటూరులో ప్రణాళికా సప్తాహప్రారంభోత్సవం సందర్భంగా శ్రీ మేడూరి విజ్ఞప్తి

గుంటూరు, జులై 17

"ప్రజల తరపున పాలనాధ్యక్షం వహిస్తున్న ప్రభుత్వం గనుక, ప్రజల చేత ఏర్పడిన ప్రభుత్వం కనుక, మన ప్రభుత్వం ప్రజల సౌకర్యాలకోసం పనిచేస్తున్నది. ఈ పని విజయవంతంగా జరగాలి అంటే ప్రజలు గూడా ప్రభుత్వ కార్యకలాపాల్లో భాగస్వాములు కావాలి. ప్రజా సహకారం లేనిది ఏ ప్రణాళికా సఫలీకృతంగాదు ప్రజల శక్తిని, ప్రజా బలాన్ని పరిపుష్టించే సమయం వచ్చింది గనుక బలం ఎలాంటిదో లోకానికి తెలియజేసి, తద్వారా మన పురోగమనానికి మనం రూపు రేఖలు దిద్దుకోవాలి." అని ప్రణాళికా వారోత్సవాల ప్రచార సందర్భంలో ఏర్పడిన మహాసభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ మేడూరి నాగేశ్వరరావు (ఎం. ఎల్. ఏ-) అన్నారు.

మహాసభ ఏకాదండయ్య హాలులో జరిగింది. జిల్లా అధికార, అనధికారులు పలువురు విచ్చేశారు.

జిల్లా ప్లానింగ్ ఆఫీసరు శ్రీ ఎల్. మాలకొండయ్య స్వాగత వచనాలు పలికారు. తత్సందర్భంలో జిల్లాలో జరిగే ప్లానింగ్ స్వరూప స్వభావాలను గూర్చి, ప్రజల, కార్యత గురించి ముచ్చటించారు.

ఆడిషనల్ జిల్లా జడ్జి శ్రీ ఎస్. మధుసూదనరావు ప్రణాళిక ప్రచార వారోత్సవాలను ప్రారంభిస్తూ, గ్రామాలలో ప్రజలు ఉత్సాహవంతంగా ప్రణాళికా కార్యక్రమాలలో పాల్గొనటకు అవసరమైన వైతన్యాన్ని వారిలో గల్గించాలనీ, ప్రజలు వేరు, ప్రభుత్వం వేరు అనే భావం తొలగిపోవాలనీ, ఆ పని జరగటానికై ప్రచారం గూడా చేయాలనీ అన్నారు.

తదనంతరం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం. ఎల్. ఏ.) మాట్లాడుతూ, ప్రణాళిక, ప్లానింగ్-దాని పుట్టు పూర్వోత్తరాలను వివరించారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో ఆహారోత్పత్తిని అధికం చేయటానికి ప్రాధాన్యం ఇవ్వబడిందని. రెండవ దానిలో భారీ పరిశ్రమల వ్యాప్తికి, నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి అవకాశం కల్పించబడిందని, ఇకరానున్న మూడవ దానిలో విద్యా వ్యాప్తికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందనీ, మూడవ ప్రణాళికా కాలంలోనే మనం మన జిల్లాలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసుకోవాలనీ, శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య అన్నారు.

"ప్లానింగ్‌వలు ప్రజల సహకారం ఉండాలి, అది లేకపోతే అది నిరుపయోగమే. అది విజయవంతంగానే గాదు. అంతేగాక, ప్లానింగ్‌లో మరొకటి గూడాలోపిస్తున్నది.

ఏమ్మట శ్రీ పేర్ గాలిజ్ [ఎం. ఎల్. సి] మాట్లాడుతూ, మరి ఈ

[4వ పేజీ చూడుడు]

వచ్చే వారం ఏదైనా నిర్ణయం సాధ్యం కావచ్చును

పరిస్థితుల నివేదనకు ఢిల్లీకి కేరళఉద్యమ నాయకుల చేరిక

కొత్తఢిల్లీ, జులై 17

కేరళలో మధ్యకాలపు ఎన్నికలు కూడవని భారత కమ్యూనిస్టు పార్టీ స్పష్టంగా ప్రకటించడంతో కేరళ సమస్యపై భారత ప్రభుత్వం తాను అవలంబించవలసిన విధానాన్నిగూర్చి ఆలోచించుత్వని ఒక నిర్ణయానికి రావలసిన స్థితి ఏర్పడినదని ఇక్కడ రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం నిర్మలా మంత్రి ప్రధాని నెహ్రూ ఢిల్లికి తిరిగి వస్తున్నారు. మంత్రివర్గంలోని తమ అనుచరులతో కేరళ విషయమై చర్చించి కేంద్రం అనుసరించవలసిన విధానాన్ని ఆలోచింపగలరు. ప్రధాని నెహ్రూ జులై 22వరకు భారత రాజధానిలో ఉంటారు. 21వ తేదీమాత్రం శ్రీనగర్‌లోని వరదల పరిస్థితిని చూచుటకు శ్రీనగర్ వెళ్ళవస్తారు. మళ్ళీ 23వ అంధ్ర మైసూరుల పర్యటనకు బయలు దేరుతారు. 29వ తేదీవరకల్లా ఢిల్లికి తిరిగి వస్తారు. అందువల్ల కేంద్రం కేరళనుగూర్చి అనుసరించే విధానం వచ్చేవారం ఒకవేళ స్పష్టం కావచ్చును.

ఈ నెలాఖరులోగా కేంద్రం కేరళ సమస్యపై ఎట్టి చర్యను తీసుకొనకపోయినచో ఈ సమస్య పార్లమెంటు పరిశీలనకే వదలి బడవచ్చును. పార్లమెంటుఆగస్టు 3వ తేదీనుండి సమావేశం కానున్నది. పార్లమెంటు గత సమావేశంలో గూడా పి. ఎస్- పి- కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంపై కొన్ని ఆరోపణలు చేస్తూ పార్లమెంటు చర్చను కోరినది- ఈ తడవ కేరళ పరిస్థితిని పార్లమెంటు నిష్పక్షపాతంగా చర్చింపగలదని తలచవచ్చును-

కేరళలో ఆందోళనను నిర్వహిస్తున్న ప్రతిపక్షాలలో ఒక కాంగ్రెసు మినహా మిగత పక్షాల నాయకులు ఇప్పుడు ఢిల్లీలో ఉన్నారు- వీరు రాష్ట్రపతి కేంద్ర మంత్రి వర్గానికి తమ అభిప్రాయాలు నివేదించగలరు-

కేరళ విమోచన సమర సమితి నాయకుడు మన్నత్ పద్మనాభన్ ఆ రాష్ట్ర పి- ఎస్- పి- నాయకుడు పట్టంతాను పిళ్ళై ఈ వారాంతంలో రాష్ట్రపతిని కేంద్ర మంత్రులను కలువగలరు- కేరళలో కేంద్రం జోక్యం కల్గించుకొన్నాకల్గించుకొనకపోయినా ఆ రాష్ట్ర ప్రజలు కమ్యూనిస్టు పరిపాలనను అంతమొందించుటకు కంకణబద్ధులై ఉన్నారని మన్నత్ పద్మనాభన్ తెలిపారు. కేరళలో ప్రతిపక్షాల ఉద్యమం చప్పబడుతున్నదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ చేసిన ప్రకటన పరిశీలనార్హం వీరు.

కాంగ్రెసు అధికారంలోగల ఇతర రాష్ట్రాలలో కమ్యూనిస్టులు యేవో ఉద్యమాలు ప్రారంభిస్తారన్న భయంతో కేరళ ప్రజలను కమ్యూనిస్టు దుష్పరిపాలనకు ఎరచేయడం సబబుకాదని ఆవిధంగా జరిగినచో కేరళలో పూర్తి ప్రభుత్వవ్యవస్థే ఛిన్నాభిన్నమైపోగల ప్రమాదం ఉన్నదని పద్మనాభన్ వివరించారు.

భారతాధ్యక్షులు కేంద్ర ప్రభుత్వం కేరళలో జోక్యం కలిగించుకొనుటకు వెనుకాడరాదని శ్రీ పట్టంతానుపిళ్ళై అన్నారు.

రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ కంతన్ నాయర్, త్రిదిబ్ చౌదరి ఒక ప్రెస్ కాన్ఫరెన్సులో కేరళలో కేంద్రజోక్యంకూడదని ఒకవేళ అట్టిజోక్యమేతటస్థించినభారతకమ్యూనిస్టుపార్టీ దేశవ్యాప్తంగా ప్రారంభించే ఉద్యమంతో తమపార్టీ చేతులు కలుపబోదన్నారు- కేరళలో ఇప్పటి ఉద్యమాన్ని మరికొన్నాళ్ళు కొనసాగనిచ్చిన కమ్యూనిస్టు ప్రభుత్వం చావంతట అదే రాజీనామాఇచ్చి పదిపోగలదని వీరు అభిప్రాయపడినారు.

దుష్పరిపాలనఎచ్చుటఉన్నాదాన్ని అంతమొందించాలనే ఉద్దేశంప్రకారం తమ పార్టీ ఇతరరాష్ట్రాలలో కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించే ఉద్యమాలను బలపరచడం వైరైనచర్యయే కాగలదని వీరు అన్నారు.

వ్యక్తి దృష్టితో ఆర్థిక సమస్యల పరిష్కారం అవసరమని మొరార్జీ దేశాయి

అహ్మదాబాద్, జులై 17

దేశ ఆర్థిక పునర్నిర్మాణానికై పనిచేసే వారంతా తాము మానవతా దృష్ట్యా ఆర్థిక సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయి నేడు సలహా ఇచ్చారు.

వ్యక్తిని దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సమస్యల పరిష్కారానికి పూనుకొనకపోయినచో ఆర్థికాభివృద్ధివల్ల వాస్తవమైన సంతోషం సుఖం కలుగనేరదని అన్నారు వీరు. పాశ్చాత్య దేశాలు ఆర్థికంగా పారిశ్రామికంగా చాలా అభివృద్ధి స్థితిలో ఉన్నామన దేశంలో అంతగా సుఖానుభూతివారిలో తమకు కాన్పించలేదని శ్రీ దేశాయి సూచించారు.

ఆయుర్వేదాభివృద్ధికై ఆసియా బ్యూరో

స్థాపనకు సిలోన్ ప్రభుత్వ యోచన

కొలంబో, జులై 17

సిలోన్ ఆరోగ్య మంత్రాంగం భారత పాకిస్తాన్ బర్మా ఇండోనీషియా దేశాల ఆయుర్వేద ఔషధాల ఆసియా బ్యూరో నిర్మాణాన్ని గూర్చి పరిపరిచగలదు- ప్రాథమిక ఈ వైద్య విధానంలో ఔషధాల తయారీ మరియు శస్త్ర చికిత్సాన్ని గూర్చి పరిశోధనలజరిపి అభివృద్ధిపరచుటకు ఒక బ్యూరో నిర్మాణానికి సిలోన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది- మిగత వాల్గు కొలంబో రాజ్యాల సహకారాన్ని కోరుతున్నది-

కాంగ్రెసు దుర్పరిపాలనపై కమ్యూనిస్టుల ఉద్యమాలు

ప్రారంభింప బడవలసినదేనని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా

హైదరాబాద్, జులై 17

కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకొనే పక్షంలో దేశవ్యాప్తంగా కాంగ్రెసు ప్రభుత్వాల దుష్పరిపాలనను గూర్చి ప్రజా ఉద్యమాలను లేవదీయ కమ్యూనిస్టుపార్టీ సంకల్పించడాన్ని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఆహ్వానించారు.

కాంగ్రెసు దుష్పరిపాలనసుగూర్చి కమ్యూనిస్టులు ఇట్టి ఉద్యమాన్ని ప్రారంభించ నుండటం సంతోషింపదగినదని నిన్న సాయంత్రం వై.ఎమ్.సి.ఎ హాలులో మాట్లాడుతూ లోహియాఅన్నారు. కేరళ ప్రభుత్వం తై కేంద్రం పాక్షికంగా వ్యవహరించడాన్ని తాము వ్యతిరేకిస్తామని కేంద్రం కేరళలో జోక్యం కల్పించుకొన్న కమ్యూనిస్టులు ప్రతీకారంగా ఉద్యమాన్ని ప్రారంభించగలరని భయపడేవారిలో తాము ఒకరు కారని అట్టి ఉద్యమం ప్రజలజాగరితంచేయగలదని వీరు అభిప్రాయపడినారు.

కేరళలో నిర్ణీత కాలానికన్నా ముందుగా జనరల్ ఎన్నికల జరుపాలన్న ప్రతిపాదనకు ప్రధాని నెహ్రూ అనుకూల్యాన్ని ప్రకటించడాన్ని ప్రస్తావిస్తూ డాక్టరు లోహియా బొంబాయి రాష్ట్రం విషయంలో గూడా అట్టి విధానాన్నే ఎందుకు అనుసరించరాదని అన్నారు. అక్కడ సంయుక్త మహారాష్ట్ర సాధనకై ప్రజలలో కేరళలోవలెనే పెద్ద ఉద్యమం కలదని దానిని నిమాత్రం నిర్లక్ష్యం చేయలేమన్నారు.

ఇతర రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలకువలెనే కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం అన్ని విషయాలలో వ్యవహరిస్తున్నదని ఇది కాంగ్రెసు ప్రభుత్వాలంత అనీతికరంగా వ్యవహరించక పోయినా వాణిజ్యాన్ని కాలిన్యంతో ప్రవర్తిస్తున్నమాట నిజమని అన్నారు డాక్టరు లోహియా.

తొలిభారతీయ మహిళా పారాట్రూపర్

ఆగ్రా, జులై 17

ఫ్లైట్ లెఫ్టినెంట్ మిస్ గీతా చాందా విజయవంతంగా నేడు పారాచూట్ ద్వారా దుముకగల్గి ఇట్టి అవకాశాన్ని లభించేసుకొన్న తొలిభారత మహిళ అయినది. కుమారి చాందా ఎయిర్ ఫోర్స్‌లో డాక్టర్ పారాట్రూపర్‌గా శిక్షణ పొందుటకు ముందుకువచ్చిన తొలి మహిళ గూడా ఈమె. మేనెల మధ్య నుండి ఇక్కడ ఎయిర్ ఫోర్స్ పారాట్రూపర్ల శిక్షణ కేంద్రములో ట్రైనింగ్ పొందుతున్నది. ఇంకొకఆరుసార్లు పారాచూట్ దుముకులు చేసిన ఈ శిక్షణ పూర్తికాగలదు. చాందా వయస్సు 26 సంవత్సరాలు-కలకత్తా మెడికల్ కాలేజి నుండి వైద్యపట్టాలు పొందినది.

కేరళ న్యాయవాద ప్రతినిధివర్గం ఢిల్లికి రాక

భారతాధ్యక్షునికి మెమొరాండం సమర్పించగలదు

కొత్తఢిల్లీ, జులై 17

కేరళలోని ప్రస్తుత పరిస్థితిని వివరించి కేంద్రం ఆ రాష్ట్రంలో తక్షణమే జోక్యం కల్గించుకోవాలని చెప్పటకు ముగ్గురు సభ్యులుగల కేరళ న్యాయవాద ప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చినది. దీనిలో టి. సుబ్రహ్మణ్య అయ్యర్ కె. పి. అబ్రాహామ్, కె. టి. థామస్ ఉన్నారు. కేరళ న్యాయవాద సంఘాల తరపున ఈ ప్రతినిధి వర్గం భారతాధ్యక్షునికి ఒక మెమొరాండాన్ని సమర్పిస్తుంది. కేరళలో పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నదని వీరు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఒకరినష్టం మరొకరికి లాభం

కొత్తఢిల్లీ, జులై 17

కేరళం నది వరదలవల్ల కాశ్మీరు ప్రజలు అధిక కష్టనష్టాలకు గురికావలసి వచ్చినా పాకిస్తాన్‌కు ఇవి కోటి రూపాయల మేరకు లాభాన్ని కల్పించి పెట్టాయి.

దేశరక్షణ మంత్రి కృష్ణ మీనన్ కేరళం నదివరదలు కలిగి వర్షకుల యొక్క కోటిరూపాయలకు పైబడి విలువగల కర్రెను పాకిస్తాన్‌కి చేర్చాయనీ ఈ ఆస్తిని పాక్ ప్రభుత్వం దాని సరైనదే యజమానులకు అప్పగించగలదని తాము విశ్వసిస్తున్నామన్నారు.

కేరళ మునిసిపల్ ఎన్నికలు

కలసికట్టుగాపనిచేయ కాంగ్రెస్, పిఎస్.పి, లీగ్‌ల నిర్ణయం

ఎర్నాకులం, జులై 17

కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా కేరళ మున్సిపల్ ఎన్నికలలోకలసిపోటీ చేయడానికి కాంగ్రెసు, ముస్లిం లీగ్, ప్రజాసోషలిస్టుపార్టీలు నిర్ణయించుకొన్నాయి. ఈ రాష్ట్రంలో జరుగగల జనరల్ ఎన్నికలలో కూడా ఈమూడు పార్టీలు ఇదేవిధంగా కలసికట్టుగా వ్యవహరింపగలవట.

రష్యా ఎన్నడూ యుద్ధంప్రారంభించదు

ప్రధాని కృశ్చేవ్ ప్రకటన

సోస్నోవిక్ [పోలండ్], జులై 17

పోలండ్‌లో 12రోజుల సుహృద్భావ పర్యటన జరుపుతున్న ప్రధాని కృశ్చేవ్ గనికార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ రష్యా ఎన్నడూ, ఎందుకూ ఎవరిపైనా యుద్ధాన్ని ప్రారంభించదన్నారు.

పెట్టుబడిదారీ దేశాలుకూడ యుద్ధరంగంలో హిట్లర్‌కు దాని ప్రారంభిస్తాయనే నమ్మకంతనకు తాము నేర్పిన గుణపాఠాన్ని వల్లిమలేదని ఆయన అన్నారు. అయితే జర్మనీ ఛాన్సలర్ డా అడెనౌయర్ వారిపై యే దేశమయినా ఎదురు తిరిగి మరిచిపోయినట్లు ఉన్నారని ఆయన గితే తాను ఆహ్వానించగలనన్నారు- అన్నారు.

దృగ్గణిత పంచాంగం ప్రాశస్త్యము

రప్పూపడు పంచాంగపు గొడవ

హైదరాబాద్, జులై 17

జ్యోతిర్వేద సంపద్ ద్వాదశ సమావేశములు గురించి ది. 15-7-59 గోలకొండ పత్రికలో ప్రకటించబడిన శ్రీవుచ్చావెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి గారి ప్రకటనపై డాక్టరు బి. కృష్ణమూర్తి [అడ్డికిమెట్టు] ఇలా వ్రాస్తున్నారు:-

"నేను అసత్య సమాప్తమగువరకు నున్నాను. శ్రీ మాధవశర్మ చదివిన వ్యాసాంశములవలన శ్రీ శిల్లళ్ళ గూడెం రంగాచారి సిద్ధాంతి, శ్రీ కర్యరకపురి రామాచార్య సిద్ధాంతి వేసిన ప్రశ్నలకు సూటిగా సమాధానములు పరిపోయినవి. తిథినిర్ణయమును గురించి చదివిన వ్యాసము గడితము తెలియని ఏకాద్దిమందిలో తప్ప పళ్ళవారందరికిని బోధపడినది.

శ్రీరంగాచార్య సిద్ధాంతి సాయన సిద్ధాంత ప్రకారము సంవత్సర అయన బుతువులు ప్రారంభమగునని మార్య సిద్ధాంతములో తెప్పియుండలేదనియు, అట్లు చెప్పినట్లు ప్రమాణము చూపవలసినదనియు ప్రశ్న వేసిరి.

శ్రీ మాధవశర్మపై వేసిన అనేక ప్రశ్న పరంపరలలో ఇది ఆఖరి ప్రశ్న దానికి శ్రీ మాధవశర్మ "శాపోర్మకర సంక్రాంతే-మధ్యాహ్న ఉత్తరాయణం। కర్కాదేస్తు తథైవస్యాత్ - మధ్యాహ్నాదక్షిణాయనం॥ ద్విరాశివాధాబుతవః - తథోపి శిశిరాదయః। మేషాదయోద్వాదశైతే - మాసాస్తైరేవ వత్సరః॥" అను శ్లోకములను చదివి సాయనమకరమునుండి ఉత్తరాయణము, శిశిర బుతు ప్రారంభమనియు, సాయనమేషమునుండి సంవత్సరారంభమనియు వివరించిరి.

అందుకు శ్రీరామాచార్య సిద్ధాంతి సాయనమకరమని అశ్లోకములో లేదు కాన అంగీకరించుటకు వీలులేదనిరి. అందుకు శ్రీ మాధవశర్మ సూర్య సిద్ధాంతము పదువాల్గవ అధ్యాయపు మొదటి శ్లోకము "భత్రకభాశాదిమవద్. ద్వితయం సమసూత్రగం। అయన ద్వితయం తైవ - చతస్రః ప్రతిశాస్తుతాః॥" ను చదివి అంతేగాక తాగితము పై గోళమును గీసి విషువత్తు నుండి ప్రారంభమగుచామలు సాయనములని సభలో నిరూపించిరి. అప్పటికిని వారికి సూటిగా సమాధానము దొరుకలేదంటే ఎవరు బాధ్యులు?

కాన ఇప్పటికైనను పై అధ్యాయములోని శ్లోకములను పూర్తిగాఅర్థము చేసికొని సామరస్యముతో శాస్త్రచర్చ జరుగుచున్న ఈ సంసత్తులో కలతలు తెచ్చిపెట్టక శాస్త్రమును పునరుద్ధరింప జేయుటకు తోడ్పడవలసినదిగా ప్రార్థించుచున్నాడను.

సభలో శ్రీ మాధవశర్మ ప్రతివాదులు, వివాదులు, అన్నపదములను వాడవేలేదు. పూర్వపక్ష వాదమనియే వాడినారు. సమ్రగముగా గ్రంథము వెలువడ మున్నదనికూడ చెప్పియున్నారు."

తెలుగులిపిసంస్కరణపై రిపోర్టు

వచ్చే కమిటీ సమావేశంలో సిద్ధం

హైదరాబాదు, జులై 17

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన తెలుగులిపి సంస్కరణల కమిటి వచ్చే సమావేశంలో తన నివేదికను సిద్ధం చేయగలదు.

ఈ కమిటి గత సమావేశంలో మానోలినో ప్రింటింగ్, సాధారణ లైపులు టైప్‌రైటింగ్‌కు వలసిన లిపి మార్పులపై చర్చను జరిపినది.

మీ
పాత
పాదరక్షలను
మరమ్మతు
చేయుటకు
ఇది
సమయము

అతి చక్కటి
మరమ్మతునకు

Bata

బాటా కు
వాటిని
తీసికొని
రండి

బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
TEL

10 వ సంయుక్త వారము

సుబోధ్ ముఖర్జి వారి

మా
మ్యా రే జి

SUBODH MUKERJI PRODUCTIONS present

DEV ANAND
MALA SINHA
PRONOTI
ABHI

Love Marriage

DIRECTED BY
SUBODH MUKERJI

MUSIC
SHANKER JAIKISHAN

తా॥ దేవానంద్, మాలాసిన్హా, అభిభట్టాచార్య, ప్రణతిఘోష్.

ప్యా లె స్
హైదరాబాద్.
అ జ ం తా
సికింద్రాబాద్
అటల సమయాలు
3-30. 6-30 & 9-30 గం॥
వర్కాస్ పిక్చర్స్ విడుదల.
(Trupix)

వికారి సం॥ ఆషాఢ శు॥ ప్రయోదశి
సా 2-5 మూ॥ రా 12-0
ఉ 5-8 10-55
రా వ 10-38 మొ॥ 12-0 వరకు
శాలివాహన శకము: 27-4-1881)
1959 జూలై 18 శనివారము

జ్ఞానప్రవాహములు

"ప్రపంచమునందు అనేక విధములగు జ్ఞాన ప్రవాహములు ప్రవహించుచున్నవి. అవి మనలను ప్రేరేపించుచున్నవి. వాటిని మనము గ్రహించవలెను.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జూలై 18
శనివారము

శ్రీ దేశ్ ముఖ్ ఉపన్యాసాలు

యునివర్సిటి గ్రాంట్సు కమిషన్ అధ్యక్షులైన శ్రీ చింతామణి దేశ్ ముఖ్ గారు మన దేశమందలి మేధావులలోను, ఆర్థిక శాస్త్రవేత్తలలోను, పరిపాలకుల లోను ప్రముఖులని నిస్సందేహముగా చెప్పవచ్చును. భారత ఆర్థిక మంత్రిగా, వారు మనదేశ సమస్యలను కరతలామలకము గావించుకొనినారు. అందుచేత వారు యెప్పుడైన యే మైన సూచన గావించినచో, దానికి తగిన ప్రాధాన్యము నీయవలసి యుండును. ఈమధ్యనవారు మద్రాసు నగరమునందు, స్వర్గీయ శ్రీనివాసశాస్త్రిగారి స్మారకోపన్యాసములను యిచ్చి యుండిరి. ఈ ఉపన్యాస సభలకు, మద్రాసు విశ్వవిద్యాలయోపాధ్యక్షులైన డాక్టర్ లక్ష్మణ స్వామి మొదలియార్ గారు అధ్యక్షత వహించి యుండిరి. ఈ ఉపన్యాసాలలో వారు మనదేశ పరిస్థితులను గూర్చియు, ప్రజాస్వామ్య నిర్వహణను గూర్చియు విపులముగా సమీక్షించి తమ అభిప్రాయాలను వెల్లడి గావించి యున్నారు.

ఈ సమీక్షలో వారు ఎన్నియో సూచనలు గావించి యున్నప్పటికిని, ఇందులో రెండు సమస్యలనుగూర్చి వారు ప్రత్యేకముగా ప్రస్తావించి యున్నారు. ముఖ్యముగా భారత ప్రభుత్వము యీ రెండు సమస్యలను గూర్చి శ్రీ దేశ్ ముఖ్ తెలిపిన అభిప్రాయాలను గమనించి, తగుచర్యలను తీసికొనవలసి యుండును. ఇందులో మొదటి సమస్య బంధుపక్షపాతము, అవినీతి, అక్రమ లాభార్జన పరాయణత్వము మొదలైన వానికి సంబంధించినది. ఈ నాడు దేశములో యీవిషయమై అపారమైన అసంతృప్తి కలదు. ఈ అసంతృప్తి ఫలితములైన పరిణామాలను గమనించకుండుట వివేకము కాజాలదు. సాధారణముగా, అన్ని రాష్ట్రాలలోను యీ అవినీతి చాల హెచ్చుగా గోచరించు చున్నదను అసంతృప్తి యీ నాడు ప్రజలలో కలదు. ఈ అసంతృప్తి పెరుగుట వలన త్రీవ్రఫలితాలు కలుగక మానవు. శ్రీ దేశ్ ముఖ్ గారు యీసందర్భమున చేసిన హెచ్చరిక గమనించదగి యున్నది. ఈ నాడు ఉన్నతపదవులలో నున్నవారు తమకు తగిన వివరాలు తెలిసి యున్నప్పటికిని, వానిని వెల్లడి చేయుటకు జంకు చున్నారని కూడ యీ సందర్భమున దేశముఖ్ గారు అభిప్రాయపడినారు. ఈ విషయమై ఉన్నత స్థాయిగల విచారణ సంఘమును నియమించినచో, తమమట్టుకు తాము, ఒక అరడజన్ సంఘటనలను ఆ సంఘముముందు వివరించి, సాక్ష్యము నిచ్చుటకు సిద్ధముగా నున్నామని శ్రీ దేశ్ ముఖ్ గారు తెలిపి యున్నారు. ఈనాడు దేశమందంతటనుచర్చింపబడుచున్న యీ జాడ్యమును పరిశీలించి, తగు చికిత్స జేయకపోయినచో శైశవదశలో నున్న మన ప్రజాస్వామికానికేముప్పు వాటిల్లగల ప్రమాదము గోచరించు చున్నది.

శ్రీ దేశముఖ్ తమ ప్రసంగములో ప్రస్తావించిన రెండవ సమస్య శాంతి భద్రతలకు సంబంధించినది. అందుచేత ఇది మరింత యెక్కువ ప్రాధాన్య ముగల సమస్యయని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ నాడు మన దేశములో శాంతి భద్రతలకు అవకాశము లేని సంఘటనల చూపించగల ప్రదేశాలు కలవని శ్రీ దేశముఖ్ గారు తెలిపియున్నారు. శ్రీ దేశ్ ముఖ్ తొందరపడి ఊహగానాలు చేయువ్యక్తి కారు. వీరిదృష్టికి కొన్ని సంఘటనలు కనుపించి నందువలననే, యీ విషయమై వారు ప్రస్తావించినారని చెప్పవచ్చును. అందుచేత యీ విషయమై సకల భారత స్థాయిలో విచారణ చేయించవలసి యుండునని శ్రీ దేశ్ ముఖ్ గారు ఉద్ఘాటించినారు. ఇందుకొరకు రెండు ప్రత్యేక సంఘాలను ఉన్నత స్థాయిలో నియమించవలెననియు, యీ సంఘాలలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల హోదా కలిగి, నిష్పక్షపాత స్వభావానికి ధైర్యసాహసాలకు, శీల సంపదకు ప్రసిద్ధిగాంచిన వానిని నియమించవలెనని శ్రీ దేశ్ ముఖ్ సూచించియున్నారు

భారత ప్రభుత్వము యీ సమస్యలను పరిశీలించుటకొరకు రెండు ప్రత్యేక ఉన్నత సాయి సంఘాలను నియమించి, సత్యమును తెలుసుకొనుటకు వెనుకాడ వలసిన అవసరము లేదు. అందుచేత, ఇందుకొరకు కావలసిన యేర్పాటులు త్వరలో జరుగగలవని ఆశించుచున్నాము.

మాస్కోలో వైజయంతీ మాల నృత్య ప్రదర్శనం

మాస్కో, జులై 17

ప్రఖ్యాత నర్తకి, సినీ మా తార వైజయంతీ మాలతోసహా పదిహేడు గురు భారతీయ కళాకారులు మాస్కో కళాకారులకు క్లబ్బులో భారతీయ శాస్త్రీయ జానపద నృత్యాలను ప్రదర్శించారు.

బోల్షోయ్ థియేటర్ ప్రధాననర్తకి రిమాకరెల్ స్కాయా యీ ప్రదర్శనం గురించి టాస్ విలేఖరితో మాట్లాడుతూ యిలాఅన్నది:"భారతీయకళాకారుల కళ నన్ను ముగ్ధను చేసింది. దాని ప్రత్యేక శైలి ఉదాత్తమయినది, సుందరమయినది"

ఈ ప్రదర్శనానికి భారత రాయబార కార్యాలయోద్యోగులు కూడా వచ్చారు.

జులై 1 నుండి అమలుకు వచ్చే కొత్తనియమాల ప్రకారం ప్రాథమిక పాఠశాలలు సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులందరికీ ప్రావిడెంటు ఫండ్ సౌకర్యం లభిస్తుంది.

జాతిజీవనంలో ఉన్నత స్థానం ఉపాధ్యాయునిదే

మేడ్చల్ బేసిక్ శిక్షణా పాఠశాలలో కేంద్ర ఉపమంత్రి శ్రీ బి.యస్. మూర్తి ప్రసంగం

మేడ్చల్, జులై 17

కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖ ఉపమంత్రి శ్రీబి-యస్-మూర్తి మొన్న ప్రభుత్వ బేసిక్ శిక్షణా పాఠశాలలో పంచవర్ష ప్రణాళికాప్రచార వారోత్సవములకు సంబంధించిన ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ, దేశంలోని పదవులన్నిటిలోను ఉపాధ్యాయునిదే అత్యంత బాధ్యతాయుతమైన పని అనియు, జాతి జీవనంలో ఉత్తమోత్తమ స్థానమునకు ఉపాధ్యాయుడొక్కడే అర్హుడనియు, "నయీ తాలీం" ద్వారా దేశ పునర్నిర్మాణము, ప్రతిభా సంపన్నులైన పౌరసృష్టి, ఉజ్జ్వలమైన దేశభవిష్యత్తు సాధింపబడగలవని ఉద్ఘాటించారు.

కేంద్ర ఉపమంత్రి వెంట అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ కె-బి-లాల్, హైదరాబాదు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్-కె- గురుస్వామి, జిల్లా ప్లానింగ్ ఆఫీసర్, శ్రీ సర్దార్ ఖాన్' తహశీల్ దార్ శ్రీ కె- యం- మసీహుద్దీన్, బ్లాక్ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్- వెంకట్రామారెడ్డి, స్థానికోద్యోగులు పురప్రముఖులు ఉండిరి- బేసిక్ శిక్షణా పాఠశాల ప్రధాన ద్వారమువద్ద శ్రీ బి-యస్-మూర్తికి, ప్రధానోపాధ్యాయులు శ్రీ వి-వి-రామకృష్ణారావు, ఉపన్యాసకులు, ఉపాధ్యాయ విద్యార్థులు ఘనస్వాగతమిచ్చి పుష్పమాలాలంకృతులను చేశారు.

ద్వితీయ యోజన ప్రదర్శనానికి కేంద్ర ఉపమంత్రి ప్రారంభోత్సవము చేసి అనంతరం జరిగిన బహిరంగసభయందు ఉపన్యసించిన ప్రసంగ సారాంశమిది:

"ప్రాచీన సూక్తిననుసరించి మాతా పితల తర్వాత పూజనీయుడు- ఉపాధ్యాయుడు స్వతంత్ర భారతావనిలో వహింపవలసిన బాధ్యతలు మహత్తరమైనవి- దేశ పునర్నిర్మాణము ప్రగతి ఉపాధ్యాయునిపైనే ఆధారపడియున్నవి- బేసిక్ విద్య ఆశయం జీవనోపాధి కాదు- మానవతోటి సమృద్ధరణ అంతిమ లక్ష్యం- ఉద్యోగ వాంఛతోనే బేసిక్ శిక్షణను పొందడానికి విద్యార్థులు వచ్చిన కలుగ గలుగు ఫలితములు శూన్యం- ఉదాహరణంగా నేడు సమాజాభివృద్ధి శాఖలో పని చేయుచున్న కొందరు ఉద్యోగులు వేరొకచోట ఎక్కువ జీతం లభ్యమైతే వెళ్ళిపోతుంటారు- ఈ దృక్పథం మనకు ఆంగ్లేయ విద్యద్వారానే అలవడింది. ఆంగ్లేయులు పారతంత్ర్యములో కలిపిన విద్య బహిశ్చాముష్మికముల కేమాత్రం తోడ్పడలేదు- గాంధీజీ "నయీతాలీం"లో రాబోయే భారత సంతతిని నూతన పంథాలో నడపించి నిజమైన పౌరులుగా తయారు చేయుటకు నవసమాజ నిర్మాణానికి ఆదర్శ పథకంగా ఉద్దేశించాడు- కాని నేడు దేశంలో విద్యారంగంలో ప్రబలుచున్న వైఖరి శోచనీయం- చదువెందుకు చదువుకున్నారో అర్థంచేసుకొనే వైఖరి విద్యార్థులకు లేదు- ఎందుకు చెప్తున్నామో అని ఆలోచించే భావం ఉపాధ్యాయులకు లేదు- మానవత్వాన్ని దైవత్వమునకు తీసికొని వెళ్ళేదే వాస్తవికమైన విద్య- బేసిక్ విద్య వృత్తిపనుల కేంద్ర విద్యగా సాధారణంగా నిర్వచిస్తూంటారు- ఇది పొరపాటు- బేసిక్ విద్య కేవలం వృత్తికోసం ప్రవేశపెట్టబడింది కాదు- విద్యార్థి సంపూర్ణ సర్వతోముఖ వికాసాన్ని కాంక్షించేది యీ జాతీయ విద్య- మానసిక దాస్యాన్ని దూరంచేసి విద్యార్థి దేహములోని ప్రతి అణువునందు కొత్త ప్రాణాన్ని పోసేది ప్రాథమిక విద్య- ఉపాధ్యాయులలోనే శక్తి, చైతన్యం, భావ సంపత్తి, ఆదర్శ జీవనం కొరవడితే విద్యార్థులకెట్లు వారు అందజేయగలరు? సంఘానికి మానవతోటిని బాధ్యులుగా చేయుటయే ప్రాథమిక విద్యలో నిమిడియున్న సిద్ధాంతము- దారిద్ర్యము, కుల తత్వము, మత మౌఢ్యము, పరస్పరాభిప్రాయభేదములు, రాజకీయ కల్లోలములతో కలుషితమైన వాతావరణము నుండి, దేశాన్ని పరిరక్షించుటకు భవిష్యత్ పౌరులైన నేటి విద్యార్థులను శక్తిమంతులుగా చేసే విద్యుచ్ఛక్తి ఉపాధ్యాయులుత్పత్తి చెయ్యాలి- వ్రతిబాటుడు ఒక ఆటంకాంబుగా గుర్తించాలి- దేశాభివృద్ధి, ప్రజానీకపు ములపట్ల అత్యంతాసక్తి కల్గేటట్లు పాఠశాలలలో విద్యా స్వరూపం మారాలి. దేశంలో అన్నివసులకంటె, చివరకి శ్రీ జవహర్లాల్ పనికంటె కూడ మిక్కిలి బాధ్యతాయుతమైన పని ఉపాధ్యాయునిది- ఉపాధ్యాయుడు విద్యార్థులను నిజాయతీయందు తర్ఫీదు చెయ్యడానికి అవిరళ కృషిచెయ్యాలి- మానవ సేవాశక్తిని ప్రదానంచేసే మహత్తు బేసిక్ విద్యలో ఉంది- సర్వమానవ సుభ్రాతృత్వాన్ని పెంపొందింప చేయలేకపోతే బేసిక్ విద్య విఫలమైనట్లే- మనస్సునుమార్చే విద్య, సంఘసేవకు పురికొల్పే విద్య, స్వల్పమైన యితరులకు కైంకర్యంచేసే విద్యయే బేసిక్ విద్య- సుశిక్షితులైన సైనికులుగా, బాధ్యతాయుత పౌరులుగా, సమర్థులైన పాలకులుగా, అగ్రశ్రేణి దేశభక్తులుగా, మానవసేవా పరాయణులుగా నిర్మాణంచేయడమే బేసిక్ శిక్షణాలయాల్లో ఉపాధ్యాయుల కర్తవ్యం-"

ఉపాధ్యాయ విద్యార్థులతో కేంద్ర డిప్యూటిమంత్రి ఇష్టాగోష్ఠి ప్రసంగించి యీ దిగువ సందేశాన్ని మేడ్చల్ బేసిక్ శిక్షణా పాఠశాలకుఅందజేశారు:

"సౌష్ఠవమైన, బలిష్ఠమైన భారతదేశ నిర్మాణానికి వలసిన భవిష్యత్తు బాధ్యతలను స్వీకరించుటకు సిద్ధము చేయుటలో ప్రాథమికవిద్య అత్యంతప్రముఖపాత్ర వహింపవలసి ఉంటుంది- ఈ విద్యాలయం అట్టి ఆశయాన్ని సాధింపగలదని ఆశిస్తున్నాను."

కచ్ జిల్లాలో వరదలు

మృతుల సంఖ్య 17

రాజకోట, జులై 17

వరదలు, యిండ్లు కూలిపోవడాల వలన కచ్ జిల్లాలో యిప్పటికి చనిపోయినవారిసంఖ్య 17 కు పెరిగింది- అందులో భుజ్‌లోనే 12 గురు చనిపోయారు- మాండ్వీలో 5 గురు చనిపోయారు- రాకపోకలు నిలిచిపోయి నందున జిల్లాలోని యితర ప్రాంతాలలో ఎంతమంది చనిపోయిందీ సమాచారం అందలేదు.

ఢిల్లీలో కలతలు

గత 10 రోజులుగాఢిల్లీలో మేగ్నెటిక్ కలతలు ఏర్పడినవి. వి. టి. ఐ వార్తలకు కూడా అవరోధం కలుగుతున్నది- వైర్‌లైస్‌కు కూడా అవరోధం కలుగుతున్నది-

చీనాబ్ నదీప్రవాహం

జమ్ము, జూలై 17: ఇక్కడకు 18 మైళ్ళ దూరంలోగల చీనాబ్‌నది తన ప్రవాహ మార్గాన్ని మార్చుకొన్నది- దానివలన భారత భూభాగం కొంత పాకిస్తాన్ వైపుకుపోయింది. సుమారు 7 భారత గ్రామాలు మునిగిపోయే ప్రమాదం కనిపిస్తున్నది- గత జూలై 5 నుండి చీనాబ్‌నది తీవ్రమైన వరదలలో ఉన్నది-

శ్రీమతి ఇందిరాగాంధీ కాశ్మీర్ పర్యటన

న్యూఢిల్లీ, జూలై 17: కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ వరద పరిస్థితి పరిశీలనకు జూలై 21 న జమ్ము, కాశ్మీర్ వెళ్లగలరని తెలుస్తున్నది- జూలై 19 న ఆమె న్యూఢిల్లీనుండి ప్రధాని నెహ్రూతోబాటు ఢిల్లీకి తిరిగి వస్తున్నది-

కేంద్ర మంత్రి ఇబ్రాహీం పరిశీలన

శ్రీనగర్, జులై 17: కేంద్రప్రభుత్వ విద్యుచ్ఛక్తి నీటి పారుదలమంత్రి శ్రీ మహిజ్ మహ్మద్ ఇబ్రాహీం నిన్న శ్రీనగర్‌వచ్చి కాశ్మీర్ లోయలోని వరద ప్రాంతాలను విమానములో చూశారు. కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ కూడ ఆయనవెంట ఉన్నారు-

ఆ తరువాత వరదల నిరోధము గురించి కేంద్ర మంత్రి కాశ్మీర్ ప్రధానితో చర్చలు జరిపారు.

శ్రేయోరాజ్యంలో అధికారుల బాధ్యత

కేంద్ర ప్రొబేషనర్ల కంబైన్డు కోర్సుకు శ్రీ దాతార్ ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 17

దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీబి.ఎన్. దాతార్ శ్రేయోరాజ్యంలో అధికారుల బాధ్యతలను గూర్చి మాట్లాడారు.

అఖిల భారత ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వోద్యోగులకూ కలిపి మొదటి కోర్సు ఏర్పాటు చేశారు. ఈ కోర్సుకు శ్రీ దాతార్ ప్రారంభోత్సవంచేస్తూ యీ శ్రేయోరాజ్యంలో ప్రతిఉద్యోగి కూడా సంఘ సంక్షేమ కార్యాల్లోనే నిమగ్నులై వుండాలి కాని మునుపటిలాగా కేవలం ప్రభుత్వ వ్యవహారాలు మాత్రమే చూడడం లేదన్నారు.

నాలుగు మాసాల్లో ముగిసే యీ కోర్సు అఖిల భారత సర్వీసుల్లోని ప్రొబేషనర్లకు చక్కని శిక్షణ ఇస్తుంది. ప్రస్తుతం సుమారు 120 మందికి శిక్షణ నిస్తారు. తక్కిన వాటిలో ఐ.ఎ.ఎస్., ఐ.ఎఫ్.ఎస్., ఐ.ఎ.ఎ.ఎస్. భారత కస్టమ్సు, ఎక్సైజు, తపాలా శిక్షణ అకౌంట్సు సర్వీసులలోని ఉద్యోగులకు కూడా యీ శిక్షణ నిస్తారు. వీరు జాతీయ రాజ్యాంగ అకాడమీ కూడా తర్వాత ఏర్పాటు చేయదలచారు. ఇందులో కూడా యీ శిక్షణ ఇస్తారు. అయితే ఇది ఒక పాఠ్యభాగంగా ఉంటుంది.

శిక్షణ తరగతిలో చేరడానికివచ్చిన ప్రొబేషనర్లను ఆహ్వానిస్తూ శ్రీ దాతార్ ఇది ఒక "నూతన తెగువ" అన్నారు. ఇలా అందరూ ఒక్కటిగా శిక్షణ పొందడంవల్ల ఉద్యోగులు తమ తమ కార్యాలను మంచి సమర్థతతో నిర్వహించడానికి మంచి అవకాశాలున్నాయన్నారు.

పాలకశాఖ కార్యాలు

దేశానికి స్వాతంత్ర్యం రావడంతో, శ్రేయోరాజ్యానికి కావాల్సినరీతిగా వ్యవహరించే బాధ్యతలు పాలకశాఖకు అధికమౌతున్నాయి. ఈ సమస్యలు రాను రాను అధికం కావడమే కాదు. క్లిష్టంగా కూడా పరిణమిస్తున్నాయి. భారతీయ పంచవర్ష ప్రణాళికల్ని తయారు చేయడం కూడా ముఖ్యంగా గ్రామీణ వ్రజల జీవన ప్రమాణాల్ని అధికం చేయడం కోసమే. ఈ ప్రణాళికా వికాస పథకాల ద్వారా మన కార్యాల్ని సాధించాలంటే ఎంతో ఉత్సాహమూ, ఎంతో ముందుకు సాగాలనే కార్యదీక్ష ఉంటేనేగాని కాదన్నారు, శ్రీ దాతార్.

శ్రీ దాతార్ శిక్షణలో చేరిన వారి నుద్దేశించి, మీరు సమగ్రబుద్ధితో కార్యం సాధించాలనే పట్టుదలతో పనిచేయాలే కానీ కేవలం ఏదో జీవనాధారం కోసంగా పనులను చేయరాదు అన్నారు. ఇలా చేయడంవల్ల ప్రజలు వారు పొందిన లాభాలకంటే ఎంతో ఎక్కువగా తమ కృతజ్ఞతను తెల్పుతోగలరు.

శ్రీ దాతార్ ప్రత్యేకంగా భారత విదేశాంగశాఖనుండి వచ్చిన వారినుద్దేశించి, విదేశాలకూ మన దేశానికి మధ్య శాంతి నెలకొల్పడానికీ, భారతీయ సంస్కృతిని వ్యాపింప చేయడానికీ వీరు రాయబారులు అన్నారు. "స్వార్థత్యాగ కార్యం" "జ్ఞాన సంపాదన" భారతీయ సాంప్రదాయాలలో ముఖ్యస్థానం వహిస్తాయి. ఇవి ప్రత్యేకంగా ఏ మతానికి సంబంధించిందీ కాదు. వీటిని ఇతర దేశ ప్రజలలో కూడా తగిన విధంగా ప్రవేశపెట్టడం భారతీయుల బాధ్యత అన్నారు.

జాతీయ పాలకశాఖ అకాడమీ డైరెక్టరు శ్రీ ఎ ఎస్. యూ ఐ.సి.యస్. శ్రీదాతార్‌కు స్వాగతమిస్తూ, యీ శిక్షణనుగూర్చి అంతగా నొక్కి చెప్పాల్సిన పని లేదన్నారు. ఇలా చేయడం ఉద్యోగుల సౌకర్యం కోసమేననీ, ఇందుమూలంగా పాలకశాఖలోని వివిధ శాఖల్లో పనిచేసే తమ సహచరులెదుర్కొనే కార్యకలాపాలను సమగ్రంగా తెలుసుకోగలరనీ డైరెక్టరన్నారు.

ఈ నాలుగు మాసాల శిక్షణ, సామ్యవాదం, భాషా సంయుక్త, వైజ్ఞానిక, సాంకేతిక, పారిశ్రామిక సంబంధ, సంఘ సేవా కార్యక్రమ రంగాలలో ప్రవేశించే వారికి చక్కని పునాది వేస్తుంది. ఈ శిక్షణానంతరం ఏ యే శాఖలలో పనిచేసే వారికి ఆయా రకమైన శిక్షణ ప్రత్యేకంగా యిస్తారు.

—...

స్త్రీలు, బీదలపట్ల సమాజాభివృద్ధిశాఖ ప్రత్యేకశ్రద్ధ

మెడ్చల్ బ్లాక్ సమితి సమావేశంలో కేంద్ర ఉపమంత్రి శ్రీ. బి. యస్. మూర్తి సూచన

మెడ్చల్, జులై 17

కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖ ఉపమంత్రి శ్రీ బి-యస్-మూర్తి మొన్న మెడ్చల్ బ్లాకును సందర్శించిన సందర్భంలో సమితి సభ్యులనుద్దేశించి కమ్యూనిటీ కార్యక్రమాలాభం సమాజంలోని ధనికులు, పలుకుబడి గలవారికి మాత్రమే సమకూరుచున్నదను దేశములోని విమర్శను ప్రస్తావన తెచ్చి, అభివృద్ధి కార్యక్రమాలు పేదవారు, వెనుకబడినవర్గాలు మహిళల శ్రేయంపట్ల ఎక్కువ కేంద్రీకరింప బడాలని సూచించారు. సమావేశం బ్లాక్ కార్యాలయంలోని 'ఇన్ఫర్మేషన్ సెంటర్'లో జరిగింది.

కేంద్రఉపమంత్రిని జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్-కె- గురుస్వామి, డిప్యూటి డెవలప్ మెంట్ కమిషనర్ శ్రీ కె.బి. లాల్ అనుసరించిరి. వారు మెడ్చల్‌కు చేరగానే తహశీల్ కచేరీ దగ్గర జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ సర్దారలీఖాన్' సమితి అధ్యక్షులు ఎస్. వెంకట్రామారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ కిషన్ రావు, తహశీల్ దార్ శ్రీ కె-ఎం- మసీసుద్దీన్, బి డి-ఓ- శ్రీ రాధాకృష్ణ, స్థానికోద్యోగులు, మునిసిపల్ సభ్యులు స్వాగతమిచ్చిరి- పోలీసు వందనమును ఉపమంత్రి స్వీకరించిరి. మెడ్చల్ బ్లాక సందర్భంలో గ్రామీణకళలు, చేతి పనుల కేంద్రము, మహిళామండలి హరిజన వాడ, బేసిక్ ట్రయినింగ్ పాఠశాలమ శ్రీబి-యస్-మూర్తిసందర్శించిరి

సమితి సభ్యులతో ప్రసంగించుచు కేంద్రఉపమంత్రి కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలలాభాలను ధనికవర్గాలే పొందుతున్నవన్న విమర్శ ప్రజాబాహుళ్యంలో వ్యాపిస్తున్నదనీ, బ్లాక్ కార్యక్రమాలు సమాజములోనివెనుకబడినవారు, పేదవారు, పీడితులు, మహిళలకెక్కువ ఉపయోగపడాలని ఉద్ఘాటించారు. లేకున్న ఆశింపబడిన సోషలిస్టునమాజస్థాపన దూరమైపోగలదని ధనికుల సాంఘిక బాధ్యతలను గురించి హెచ్చరించారు. మెడ్చల్ సమితి సాధించిన అభివృద్ధిని వ్రశంసించుచు కేంద్ర ఉపమంత్రి సమితి సమావేశాలలో తరచు గైర్ హాజరగు ప్రతినిధులపై తగుచర తీసుకోవాలని ఆదేశించారు. మెడ్చల్ బ్లాక్‌లో 'బోరింగ్ బావుల' త్రవ్వకము చ్యాలా మెట్ట వ్యవసాయమునకు తోడ్పడునట్లు తగు చర్యలు గైకొనవలసినదని డిప్యూటీ డెవలప్ మెంట్ కమిషనర్‌కు సూచించారు. సహకార వ్యవసాయం పేద రైతుల కధికంగా లాభంచేకూర్చగలదని తెలిపారు. ప్రతి మహిళామండలిలో బాలవాడి యేర్పాటుచేయబడాలన్నారు.

ఉభయనగరాలలో 52 చౌక బియ్యం షాపులు

త్వరలో తెరవబడుతాయని హయిద్రాబాద్ మేయర్ శ్రీకృష్ణస్వామి ముదిరాజ్ ప్రకటన

శేరు 53 న.పై. ధరలో బియ్యం సరఫరా

హైద్రాబాద్, జులై 17

బీద ప్రజలకు సరసధరలలో బియ్యాన్ని సరఫరాచేయడానికిగాను హైద్రాబాదు, సికింద్రాబాద్ నగరాలలో 52 చౌక బియ్యం షాపులు త్వరలో తెరువబడుతాయని హయిద్రాబాదు మేయర్ శ్రీకృష్ణస్వామి ముదిరాజ్ నిన్న యిక్కడ ప్రకటించారు.

హైద్రాబాద్ మేయర్, సికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎ. నారాయణస్వామి కృషివలన యీ52 షాపులలో ప్రతిదానికీ వారానికి 10 టన్నుల మధ్య రకం బియ్యాన్ని సరఫరాచేయడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినది.

నెలకు రు. 160 జీతానికి మించని వారు కార్డులనుతెచ్చుకొని బియ్యాన్ని పొందవచ్చు ఈకార్డుల్ని ఆయావార్డులలోని మునిసిపల్ కౌన్సిలర్ జారీ చేస్తారు. బియ్యం షాపుల నిర్వహణకు ఇన్ ఛార్జిగా కూడా కౌన్సిలర్ వ్యవహరిస్తారు.

ప్రతికార్డుకు ఎంత బియ్యంయివ్వాలనే అంశాన్ని నిర్ణయిస్తామనిమేయర్ విలేఖరులకు చెప్పారు. జులై 25నుండి బియ్యం సరఫరా ప్రారంభం కావచ్చు.

ఉభయ నగరాల మేయర్లు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి, సివిల్ సప్లయిస్ డైరక్టర్ శ్రీ జి. రామమూర్తిని కలసి పోలీసులు, ఎస్. జి. ఓ.లు తదితరుల కొరకు కొన్ని సహకార బియ్యం షాపుల్ని తెరిచేప్రశ్నను చర్చించారు.

ఆకార్డు కౌన్సిలర్ జారీచేసిన సర్టిఫికెటు ఆధారంగా పేరు రిజిస్టరుచేయబడుతుంది. కార్డుతోబాటు ప్రతివారం బియ్యం తీసుకొనేటప్పుడు ఆ సర్టిఫికెటును చూపాలి

శేరు 61 నుండి 65 నయా పైసలు ఉండవచ్చునని అంచనా వేయబడుతున్నది. ఎక్కువ బియ్యం శేరు 68 నయా పైసలుంటుంది.

మొత్తం 66 వార్డులలోనూ వెంటనే ఒకొక్కటి చొప్పున షాపుల్ని తెరవడం సాధ్యంకాదని శ్రీముదిరాజ్ విలేఖరులకు చెప్పారు-

రెండువార్డుల కూడలిలో షాపులు తెరవబడును

ప్రజల ప్రయోజనార్థమే షాపుల్ని తెరవాలనే నిర్ణయం గైకొనబడిందని మేయర్ అన్నారు. ఈషాపుల్ని తెరవడంవలన మార్కెటులో కూడా బియ్యంధర తగ్గగలదనేఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు-

ప్రభుత్వ వరకట్నం

రాయపూర్, జులై 17

మధ్యప్రదేశ్ హరిజన సంక్షేమ బోర్డు నిన్న యిక్కడ సమావేశమై అంతర్వర్ణ వివాహాలు చేసుకొనగోరు బాల, బాలికలకు రు-15 వందలనుండి 2 వేల వరకూ యివ్వడానికి నిర్ణయించినది-

అంతర్వర్ణ వివాహాల వలన సమాజంలో అస్పృశ్యత నిర్మూలించబడుతుందని బోర్డుభావం.

ప్రొబేషన్ సంక్షేమ శాఖ యీ ఆర్థిక సహాయం చేస్తుంది-

నగర వార్తలు

శాశ్వతంగా పౌరసంఘం

శ్రీ వందేమాతరం రామచంద్రరావు,[ఎం. ఎల్. ఏ-] అధ్యక్షుడుగా ఏర్పడిన పౌరసంఘం శాశ్వత సంఘంగా మార్చబడుతుంది. మునిసిపల్ ఎన్నికలలో పార్టీ ప్రమేయంలేకుండా పోటీచేయడానికయి యీ పౌర సంఘం ఏర్పాటుచేయబడింది. శ్రీ రామచంద్రరావు మొన్న విలేఖరులతో ముచ్చటిస్తూ పౌరసంఘ ఆశయలక్ష్యాల్ని వివరించారు. వచ్చే అక్టోబరులో ప్రత్యేక కన్వెన్షన్ జరుగుతుందన్నారు-

లిపిసంస్కరణ సంఘం

తెలుగులిపి సంస్కరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన మల్లంపల్లి సోమశేఖర శర్మ కమిటీ గత సమావేశంలో నలుగురిని ఇంటర్వ్యూ చేసి వారిసాక్ష్యాన్ని స్వీకరించినది. వారు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఛీఫ్ రిపోర్టర్ శ్రీ కె. బ్రహ్మానందం, ఆంధ్రప్రదేశు సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు, "భారతి" సబ్ ఎడిటర్ శ్రీ తిరుమలరామ చంద్ర, మద్రాసులోని యు- ఎస్- ఐ. ఎస్.కు చెందిన శ్రీ ఎం. ఆర్- రామచంద్రరావు-

నాట్యానికి తెగుకు భత్యం

బొబ్బిలికిచెందిన ప్రముఖ నర్తకి శ్రీమతి గడ్డిపుక్క జీవరత్నమ్మకు ఆంధ్రప్రదేశు సంగీతనాటక అకాడమీ వారు నెలకు రు- 25 అలవెన్సుఇవ్వడానికి నిర్ణయించిరి. జులై 6, 7 తేదీలలో అకాడమీ కార్యవర్గం శ్రీ ఆర్- బి- రామకృష్ణరాజు, [ఎం.ఎల్. ఏ-] అధ్యక్షతలో సమావేశమై యీ నిర్ణయాన్ని గయికొన్నది-కూచిపూడి నృత్యపాఠశాలను నెలకొల్పే పథకాన్నికూడ కార్యవర్గం రూపొందించినది- ఢిల్లీలోని ఆసియా థియేటర్ సంస్థకు స్కాలర్‌షిప్పులు పొందడానికయి శ్రీ జి- గోపాల మూర్తి, శ్రీ లక్ష్మీకాంతంలపేర్లుసిఫార్సుచేయబడినవి.

ఉపాధ్యాయులకు పి- ఎఫ్-

తెలంగాణ ఉపాధ్యాయులకుప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాల్ని విస్తరింపజేయడానికి ఆంధ్రప్రదేశు ప్రభుత్వం నిర్ణయించినది- ఆంధ్రలో పెన్షన్ సౌకర్యంలేని ఉపాధ్యాయులక



మాత్రేవారి ఉత్పన్నం
plato 66

క్లిప్పు, రింగు, బ్యారల్, ఫీడర్, సెక్షన్, సాలీ టిప్పైన ప్లాటో అని వున్నదా లేదా అని ప్రతి ప్లాటో 66 కలము మీద చూడండి. మీరు కలమును కొనే ముందుగా పైగీతను చూచి, అది గ్యారంటీ యైన ప్లాటో 66 కలమా లేదా అని నిర్ధారణ చేసుకోండి.

PLATO

సోల్ డిస్ట్రిబ్యూటర్లు : ది బెస్ట్ ఫౌంటెన్ పెన్ డిపో పోస్టు బాక్సు 2421, బొంబాయి-2

Shilpi M.P. 695 Tel.

ప్రకటన

అబ్కారి సూపరింటెండెంట్ కార్యాలయం, మెదక్ జిల్లా

మెదక్ జిల్లా అబ్కారి మామిలాలు అనగా కల్లు, సారా దుకాణముల వేలములు 1959-60 వ సంవత్సరానికి దిగువ సుదాహరించిన తేదీలలో జరుగగలవని ఇందుమూలముగా సర్వజనులకు తెలియజేయబడుతున్నది:—

తేదీ	స్థలము	తాలూకాల పేర్లు
1959 ఆగస్టు 3, 4, 5	సంగారెడ్డి	సంగారెడ్డి, అందోలు, జహీరాబాదు, నారాయణ్ ఖేడ్.
1959 ఆగస్టు 7, 8	మెదక్	మెదక్, నర్సాపురం.
1959 ఆగస్టు 10, 11	సిద్దిపేట	సిద్దిపేట, గజ్వేల్.

వేలం షరతులు, ఇతర వివరాలు మెదక్ జిల్లా అబ్కారి సూపరింటెండెంటు కార్యాలయం, పటన్‌చెర్వు హెడ్ క్వార్టర్స్ నుంచి తెలుసుకొనవచ్చును.

(సం) జి. బరన్ అప్పల్‌స్వామి, ఎం. ఏ.
అబ్కారి సూపరింటెండెంటు,
మెదక్ జిల్లా, పటన్‌చెర్వు, హెడ్ క్వార్టర్స్.

నేటిరాత్రి నేటిరాత్రి

అశేష ప్రజాదరణ పొందిన ఉత్తమ చిత్రము.

నవకేతన్ వారి

* కాలాపాని *

తా॥ దేవానంద్, మధుబాల, నళినీజయవంత్, కిషోర్ సాహు, నజీర్ హుసేన్, ఆగా. సప్రూ.

దర్శకత్వం: రాజ్‌ఖోస్లా. సంగీతం: ఎస్. డి. బర్మన్.

ప్రభాత్ - హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

(Trupix)

రేడియో కార్యక్రమము

హైదరాబాద్-ఎ

405-4 మీ (740 కిలోసైకిళ్లు)

ఆదివారం, జూలై 19

ఉ॥6-30 సుప్రభాత్[భ], 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 సుప్రభాతమ్ సంస్కృత కార్యక్రమం(మద్రాస్ నుండి రిలే), 7-30 విజయవాడ రిలే, 7-45 సంగీత శిక్షణ, 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30 కయూమ్ హుసేన్: సారంగి, 8-45 పిల్లలకు కొత్తపాటలు [ఉర్దూ], 9-00 పిల్లల కార్యక్రమము [ఉర్దూ], 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ) [హిందీ], 1-00 రంగవల్లి, 1-30 ప్రాదేశిక సుగమ్ సంగీత్ [ఎ-భ], 1-50 తె-వా, 2-00 కయూమ్ హుసేన్: సారంగి, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం పిల్లల కార్యక్రమము, 3-00 మాంగల్యబలం – రేడియో సంక్షిప్తచిత్రం [మద్రాసునుండి రిలే], 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగర వాణి, 7-00 తె-వా, 7-15 కన్నడమున కార్యక్రమము, 7-30 నాటిక [ఉర్దూ], 7-45 రుక్మాంగద నాటిక [విజయవాడ నుండి రిలే], 8-30 ఢిల్లీనుండి రిలే, 8-45సుగమ్ సంగీత్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 గోసవిడు షేక్ హసన్ సాహెబ్: నాదస్వరం, 10-00 భక్తిరంజని [విజయవాడ నుండి రిలే], 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 గోసవిడు షేక్ హసన్ సాహెబు: నాదస్వరం, 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసైకిళ్లు]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-10 శాస్త్రీయసంగీతం [భ], 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

60.14 మీ [4988 కిలోసైకిళ్లు]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, బుర్రకథ, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము యంత్రం నడిపే సోముడు గేయనాటిక, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఎమ్-చిత్తరంజన్: లలిత్ సంగీత్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసైకిళ్లు]

ఉ॥ 6-30 సుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 సుప్రభాతమ్ సంస్కృత కార్యక్రమం [మద్రాసు నుండి రిలే], 7-30 బాల మురళీకృష్ణ మేళరాగ కీర్తనలు, 7-45 సంగీతశిక్షణ, 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి చిన్న పిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 బెహతారాజారావు: వీణ, 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి రిలే), 1-30 గానసుధ (భ), 1-50 తె-వా, 2-00 లలితసంగీతం (ఎ భ 2-20 బాలవినోదం పిల్లల కార్యక్రమం [హైదరాబాద్ నుండి రిలే], 3-00 మాంగల్యబలం రేడియో సంక్షిప్తచిత్రం [హైదరాబాద్ నుండి రిలే], 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఉభయ కుశలోపరి- లోతల ఉత్తరాలకు జవాబులు, 7-40 విరామ సంగీతము [భ], 7-45 రేడియో నాటక వారము రుక్మాంగద చరిత్ర రచన: మెలటూరు వెంకటరామ శాస్త్రి, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం ఇవటూరి ఇందిర [ఎ-భ], 9-30 బెహతా రాజారావు: వీణ, 9-50 గానసుధ [భ], 10-00 భక్తిరంజని 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

వరంగల్ ప్రాంతీయ వైద్య కళాశాల

జూలై 23 వ తేదీన కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ ప్రారంభోత్సవం

[స్వ.వి.]

వరంగల్లు, జూలై 17

కేంద్ర ప్రభుత్వ మెడికల్ కమీషన్ గత 11 వ తేదీన వరంగల్లు నగరానికి విచ్చేసింది. ఈ కమీషన్ వరంగల్లు మెడికల్ కాలేజి భవనాలను, మహాత్మాగాంధి మెమోరియల్ హాస్పిటల్ భవనాలను, నగరంలోని ఇతర వైద్యశాలలను సందర్శించి రీజనల్ మెడికల్ కాలేజికి అనువుగా యున్నదీ లేనిదీ పరిశీలించారు. ఈ సందర్భంలో హారు రీజనల్ మెడికల్ కాలేజి కమిటివారితో జిల్లా కలెక్టర్ ఆఫీసులో చర్చలుకూడ జరిపారు.

రీజనల్ మెడికల్ కాలేజి ఈనెల 23 వ తేదీన కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ గారిచే ప్రారంభోత్సవం చేయబడనున్నది.

× × ×

మూడు గ్రంథాలయాల స్థాపన

వరంగల్లు కేంద్ర గ్రంథాలయ అధ్వర్యంలో రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో మూడు ఉప-గ్రంథాలయములు– నర్సంపేటలో, రాయపర్తిలో, పరకాలలో తెరువబడినవి.

వరంగల్లు కేంద్ర గ్రంథాలయమునకు స్వంత భవనంలేని కారణంగా చాలా అవస్థలు పడుతున్నారు.

ఉప-గ్రంథాలయాలకు అక్కడక్కడి ప్రజలు భవనాలను ఇచ్చి గ్రంథాలయోద్యమానికి చాలా చేయూత నిచ్చారు. ఇంతవరకు గతమాసంలో 4844 మందికి 9045 గ్రంథాలు ఇవ్వబడినవి. గ్రంథాలయ కమిటివారు గ్రంథాలయ అభివృద్ధికి బాగా కృషి చేయుచున్నారు. ముఖ్యంగా జిల్లా విద్యాశాఖాధికారి ఈ విషయంలో తగు శ్రద్ధతో పనిచేస్తూ యున్నారు.

× × ×

వరంగల్‌లో ప్రణాళికా సప్తాహం

గత ఆదివారం హన్మకొండ టౌన్ హాలులో వరంగల్లు జిల్లా ప్లానింగ్ వారము జరుపబడినది. ఈ వారమును జిల్లా కలెక్టర్ శ్రీ మోహసిన్ బిన్ షబ్బీర్ ప్రారంభించారు. పంచవర్ష ప్రణాళిక వివిధ రంగాల అభివృద్ధికై జరుగవలసిన కృషిగురించి వివరించారు.

ఈ సమావేశానికి జిల్లా ప్లానింగ్ కమిటి ఉపాధ్యక్షులు శ్రీ కాళోజి రామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఇంకా ఈ సమావేశంలో శ్రీయుతులు: మీర్జాషుకూర్ బేగ్ టి. హయగ్రీవాచార్య, యం. ఎల్. ఎలు, ఆదిల్ బేగ్, (జిల్లా ప్లానింగ్ ఆఫీసర్), శ్రీ మంచిరాజు శ్యామలరావు (కేంద్ర ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక ప్రచారశాఖ ఆర్గనైజర్) పంచవర్ష ప్రణాళికా వ్రచార వారప్రాముఖ్యాన్ని గురించి ఉపన్యసించారు.

శ్రీ రావులపాటి ప్రసాద్ రావు [జిల్లా పంచాయితి ఆఫీసర్] ధన్యవాద సమర్పణ గావించారు.

× × ×

కేంద్ర సహకార బ్యాంక్

గత 12 వ తేదీన వరంగల్లు కేంద్ర సహకార బ్యాంక్ ఎన్నికలు జిల్లాకలక్టర్ శ్రీ మోహసిన్ బిన్ షబ్బీర్ అధ్యక్షతన హన్మకొండలో గల బ్యాంక్ ఆవరణలో జరిగినవి. ఈ బ్యాంక్ ఎన్నికలలో కాంగ్రెస్ నుండి శ్రీయుతులు బి. రంగనాయకులు ధర్మారెడ్డిగారలు పోటీచేశారు. యస్-డి.పి. నుండి శ్రీయుతులు బి. కేశవరెడ్డి [యం-ఎల్.ఎ–], రాఘవరెడ్డిగార్లు పోటీచేశారు- ఎన్నికలు చేతులు ఎత్తే పద్ధతిన జరుపబడి శ్రీయుతులు బి రంగనాయకులు, ధర్మారెడ్డిగారలు బ్యాంక్ ఉపాధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకొనబడినట్లు ప్రకటించబడినది. ఈ ఎన్నికలను జరిపించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారసంస్థల అడిషనల్ రిజిస్ట్రార్ శ్రీ ఇ-వి- రాంరెడ్డి విచ్చేసినారు.

× × ×

జనగామవద్ద జీపు ప్రమాదం

గత 9 వ తేదీన వరంగల్లుకు 30 మైళ్ళ దూరంలోగల జనగామ వద్ద ఒక జీపు ప్రమాదం సంభవించిన కారణంగా ఒకరు చనిపోవటం ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగలటం సంభవించిందని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ప్రహ్లాద్ సింగ్ తెలియజేశారు. ఈ ప్రమాద కారణాలను దర్యాప్తు జరుపుటకు తక్షణం పోలీసు శాఖ పూనుకున్నదనికూడా వారన్నారు.

గాంధీజయంతికి ఆరోగ్య యాత్ర

అక్టోబర్ 2 నుండి 8 వరకూ

హైదరాబాద్, జులై 17

వచ్చే గాంధీజయంతి వారోత్సవం సందర్భంలో 1959 అక్టోబరు 2 నుంచి 8వ తేదీ వరకు "ఆరోగ్య యాత్ర" పేరిట విస్తృతంగా ఆరోగ్య ప్రచారం జరపడానికి హైదరాబాద్ ఆయుర్వేదబోర్డు అధ్యక్షుడు డా॥ ఏ. లక్ష్మీపతి తలపెట్టినారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్ వైద్యులకు ఒక విజ్ఞప్తిచేస్తూ యీ ఉద్యమాన్ని వారు తమ ప్రాంతంలో పాదయాత్ర చేయుటకు మంత్రులూ ఉత్సవాలలో పాల్గొనుటకు అన్ని పార్టీలకు చెందిన నాయకులనూ శాసనసభ సభ్యులనూ, శాసనపరిషత్తు సభ్యులను ఆహ్వానించడంద్వారా నిర్వహించాలని కోరారు.

ఏలూరు సమీపంలోగల గుండుగొలనులో 1959 అక్టోబరు 2వ తేదీన ఆరోగ్య యాత్రకు ప్రారంభోత్సవం చేయడానికి ఆర్థికమంత్రి అంగీకరించారని ఒక గ్రామంలో 1959 అక్టోబరు 8వ తేదీన బహుమతి ప్రదానం కొరకు ఉద్దేశింపబడిన సభకు అధ్యక్షత వహించడానికి విద్యామంత్రి అంగీకరించినారని ఆయన తెలుపుతున్నారు.

గ్రామాల ఆరోగ్యాన్ని కాపాడడంలో తమకుగల బాధ్యతలనుగురించి గ్రామీణులకు తెలియజెప్పడమే యీ ఉద్యమం ప్రధానాశయం.

ఇతర వైద్యవిధానాలలో వైద్యం చేస్తున్న వారుకూడా యీ ఉద్యమ నిర్వహణలో వైద్యులతో సహకరించవలసిందిగా డా॥ లక్ష్మీపతి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఉద్యమాన్ని పార్శ్వమైతే తమ ప్రాంతాలలోకూడా నిర్వహింపవలసిందిగా ఆయన ఇతర రాష్ట్రాల ఉత్సాహవంతులైన వైద్యులను కోరుతున్నారు.

ప్రత్యేక శిస్తు రెమిషన్

కర్నూలు జిల్లా ఆలూరు తాలూకాలో వాణిజ్య పంటలపై 1958 వ ఫసలికై ప్రత్యేక శిస్తు రెమిషన్ ఇవ్వడానికి ప్రభుత్వం ఆదేశించింది.

కనీస వేతనాల సంఘం

రాళ్ళు పగులగొట్టడం వంటి పనులకు కనీస వేతనాలను సవరించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నియమింపబడిన సంఘంవారు నాగార్జునసాగర్ ఆనకట్ట స్థలంవద్ద 1959 ఆగస్టు 4 నుంచి 6 వ తేదీవరకు సమావేశమవుతారు. వీరందరూ ఆగస్టు 4 వ తేదీ ఉ. 8 గంటలకు ఆనకట్టస్థలం హాస్టలులోకూడి అచ్చటినుంచి రాళ్లు పగులగొట్టు పనులు జరిగే స్థలాలను చూడటానికి బైలుదేరుతారు. ఆ మరుసటిరోజున నడికుడి, మాచర్ల, పిడుగురాళ్లలోని రాళ్ళు పగులగొట్టు పనులుజరిగే స్థలాలను సందర్శించి నాగార్జునసాగర్ ఆనకట్ట స్థలానికి తిరిగి వస్తారు. ఆగస్టు 6 వ తేదీనవారు హాస్టలులో ఉ 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ తిరిగి సా. 3-30 గంటలనుంచి సా. 6-30 గంటలవరకు సమావేశమవుతారు.

మానసిక రోగుల చికిత్స

రాష్ట్రంలో రెండు మానసిక రోగుల ఆస్పత్రులు- ఒకటి హైద్రాబాదులో, రెండవది వాల్తేరులో వున్నాయి. 1956 నవంబరు 1వ తేదీతో ఆరంభమై 1957 డిసెంబర్ 31 వ తేదీతో ముగిసిన కాలానికి సిద్ధం చేయబడిన యీ ఆస్పత్రుల పరిపాలనా నివేదికలో హైద్రాబాద్ ప్రభుత్వ మానసిక రోగుల ఆస్పత్రిలో 600 మంది రోగులకు వసతికి మంజూరు వుండగా రోజుకు సగటున 681.71 మంది ఆస్పత్రిలోనే వుంటున్న రోగులకు చికిత్స చేయబడినట్లూ, వాల్తేరు ప్రభుత్వ మానసిక రోగుల ఆస్పత్రిలో 228 మంది రోగులకు వసతికి మంజూరి వుండగా రోజుకు సగటున 276 మంది ఆస్పత్రిలోనే వుంటున్న రోగులకు చికిత్స చేయబడినట్లు తెలుపబడింది. ఈ కాలంలో పైరెండు ఆస్పత్రులలో వరుసగా 484 మంది 248 మంది రోగులు చేర్చుకోబడినారు

క్రిందటి సంవత్సరం 65 మరణాలు సంభవించగా యీ సంవత్సరం 1.6 సంభవించినవి. నిరుడు 8 మంది ఆస్పత్రినుంచి తప్పించుకొని పోవడం జరుగగా యీ యేడు 67 మందితప్పించుకొని పోయినారు.

గత సంవత్సరాంతంలో యీ ఆసుపత్రులలోవున్న 55 క్రిమినల్ రోగులు గాక యీ యేడు 8 మంది ఇటువంటి వారు వీటిలో చేర్చబడినారు. వారిలో 17 మంది విడుదల చేయబడినారు. ముగ్గురు మరణించినారు.

ఈ కాలంలో పైఆస్పత్రులలో ఒక్కరు రోగులసంఖ్య 1126 వరకూ పెరిగింది. అయితే వీరిలో 826 రోగులకు మాత్రమే వసతి మంజూరి ఉన్నది. వీటిలో పురుషులకూ స్త్రీలకు వేరు వేరుగా రిక్రియేషన్ హాల్స్ ఏర్పాటు చేయబడినాయి. వాటిలో రోగులు రేడియో వింటూనో వార్తాపత్రికలు, సంచికలు చదువుతూనో కెరమ్స్, చదరంగం, చీట్లు మొదలగు ఆటలు ఆడుతూనో ఉల్లాసంగా కాలం గడుపుతారు. బ్యాడ్‌మింటన్, వాలీబాల్ మొదలగు ఆటలుకూడా వారు ఆడతారు. వాల్తేరులో కొన్ని సినిమా థియేటర్ల యజమానులు ప్రతివారం డబనుకంటే ఎక్కువమంది రోగులకు ఉచితంగా సినిమాలు చూపడానికి అవకాశం కల్పించారు.

రోగులు ఎప్పటికప్పుడు తూచబడి వారి బరువు అందుకై ఉద్దేశింపబడిన రిజిస్టరులో రికార్డు చేయబడుతూంటుంది. మానసిక స్థితి సరిగాలేక ఆహారం తీసుకోవడానికి నిరాకరించే రోగులకు ప్రత్యేక పద్ధతులద్వారా ఆహారం ఇవ్వబడుతున్నది.

పర్యాటన రద్దు

కార్మిక, స్థానిక పరిపాలనశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారి 1959 జులై 19 వ తేదీ వరంగల్ జిల్లా సిర్పిల్లా పర్యటన కార్యక్రమం రద్దుపరచబడినది.

కోర్టు ఫీజు రెమిషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలలో వేటిలోనైనా తీసుకోబడు ఉద్యోగంకొరకు ఉద్దేశింపబడిన దరఖాస్తులపై ఆంధ్ర కోర్టుఫీజు, వ్యాజ్యముల నాల్యుయేషన్ చట్టం 2 వ షెడ్యూలు 10 వ ఆర్టికల్ క్రింద విధింపదగిన ఫీజు ఆంధ్రప్రదేశ్ మొత్తంలో రెమిషన్ ఇవ్వడమైనదని తెలియజేయడమవుతున్నది.

10 వ సంయుక్త వారం

నవశక్తి ఫిల్మ్స్ వారి

మాయింటి మహాలక్ష్మి

అనుమానపిశాచిగా వెంటాడిన భర్తతో దుర్భరమైనజీవితాన్ని గడుపుచు, ఉత్తమ శీలాన్ని ప్రదర్శించినసుశీలగాథనుయీ చిత్రంలో చూడండి

నటీనటులు:

జమున, గుమ్మడి, గిరిజ, హరనాథ్, రమణారెడ్డి, సూర్యకళ, కృష్ణారావు, ఆదోనిలక్ష్మి

సాగర్ హైదరాబాద్

చిత్ర సికిందరాబాద్

నేడు 3 ఆటలు: 2-15, 6-15 9-30 గం॥

నవయుగ రిలీజ్.

(Nima)

కార్మికుల ప్రభుత్వ భీమాపథకం

కుటుంబ నియంత్రణ కార్యక్రమం గూడా

హైదరాబాద్, జులై 17

కార్మికుల ప్రభుత్వ భీమాపథకము క్రింద జరుగు పనులతోపాటు కుటుంబ నియంత్రణ కార్యక్రమంకూడా అదనంగా నిర్వహింపబడాలని మెడికల్ రెనిఫిట్ కౌన్సిలువారు చేసిన సిఫారసులను అనుసరించి ఇన్స్యూరుచేసిన కార్మికులకు కుటుంబ నియంత్రణలో అవసరమైన సలహాలుఇచ్చి సహాయపడటానికై యీపథకముకు సంబంధించిన చికిత్సాలయాలలో కుటుంబ నియంత్రణ క్లినికులను తెరవడానికి ప్రభుత్వం ఉత్తర్వుచేసింది. వీటికొరకు ప్రత్యేకస్టోర్స్ కొనడానికి రు-15,000ల సాలుసరి ఖర్చును మంజూరుచేయటమైనది. ప్రతి క్లినికు కొరకూ రు. 1,000 ల చొప్పున ఖర్చు పెట్టబడుతుంది, ఇన్స్యూరుచేసిన కార్మికులకూ, వారి కుటుంబాలకూ వీటిలోకుటుంబ నియంత్రణకు అవసరమైనసౌకర్యాలు ఉచితంగా ఇవ్వబడతాయి. వీటికి ఫర్నీచర్ మొదలగు పరంజామా కొనటానికి రు 22,500 ల పెట్టుబడి వ్యయం కూడా మంజూరు చేయబడింది. ఇందులో ఒక్కొక్క చికిత్సాలయానికొరకు రు. 15,000 చొప్పున ఖర్చు పెట్టబడుతుంది.

హైదరాబాదులోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలోనూ, కర్నూలు, గుంటూరులలోని ప్రాంతీయ శిక్షణ కేంద్రాలలోనుఇన్స్యూరెన్స్ వైద్యాధికార్లకూ, పెద్దు విజిటర్లకు కుటుంబ నియంత్రణలో శిక్షణ ఇవ్వబడుతుంది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుపరచటంలో వైద్యాధికార్లకుప్రోత్సాహమివ్వటానికై దిగువవిధంగా ఇన్స్యూరెన్స్ వైద్యాధికార్లకు ప్రతిఫలమివ్వటానికి ప్రభుత్వం మంజూరుచేసింది.

ఒక నెలలో 50 కొత్త కేసులవరకు ప్రతిఫలముండదు.

ఒక నెలలో 51 నుంచి 200 వరకు రు. 50 నెలకు.

ఒక నెలలో 201 నుంచి 350వరకు రు. 100 నెలకు.

ఒక నెలలో 351 నుంచి 500వరకు రు. 150 నెలకు.

కార్మికుల ప్రభుత్వ భీమాపథకం క్రింద జరుగు పనులతోపాటు కుటుంబ నియంత్రణ కార్యక్రమంకూడా అదనంగా నిర్వహింపబడటానికి అయే వ్యయాన్ని యీభీమా కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వం 7:1 నిష్పత్తిలో భరిస్తాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్ద నుండి సీలువేయబడిన టెండర్లు నిజామాబాద్ జిల్లాలో, నిజామాబాదు- బోధన్‌ల మధ్య, మొదటిభాగము మైలు 19/0 నుండి 20/0 వరకు రోడ్డును సిమెంటు కాంక్రీటుతో డస్టుప్రూఫ్ చేయుటకొరకు కోరబడుచున్నవి. టెండర్లు 14-8-1959 సాయంత్రము 3-0 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగాగల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికారప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం॥	వివరములు	
1	కంట్రాక్ట్ వద్ధతి	పూర్తి కంట్రాక్ట్-
2	బయానాధనం మొత్తం	రూ. 16,800/-
3	అగ్రిమెంటు బాండు వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటి ధరావత్తు	రూ. 16,800/-
4	పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి	రెండు సంవత్సరములు.

ప్లానులు, స్పెసిఫికేషన్‌లతో సహా టెండరుపత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయములో 25-7-59 నుండి 12-8-59 వరకు ప్రతి ఒక సెట్టుధర, అమ్మకము పన్నుతోసహా రూ॥ 30.60 రొక్కంగాచెల్లించి ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 10-00 గంటలనుండి సాయంత్రం 5-00 గంటలవరకు పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి.
మెదక్ సర్కిల్ హెడ్ క్వార్టర్స్ హైదరాబాదు.

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

దిగువ పేర్కొనబడిన పనికి 10-8-1959 మధ్యాహ్నం 12-0 గం॥ వరకు నిర్ణీతఫారములలో టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు.	పని యొక్క అంచనా మొత్తం	ధరావత్ పైకం
వరంగల్, చింతలపల్లి, గుండ్రాతిమడుగు, గార్ల – స్టేషనులలో ప్రతిస్టేషను నందు, మాక్ సిగ్నలింగ్ ఏర్పాటుతోసహా సంబంధించి ప్రస్తుతముగల యార్డులో అదనపు ఏర్పాట్లు మరియు మార్పులు చేయుట	రు. 1,18,000/-	3,000/-

ఇతర వివరములు మరియు టెండరుఫారములు రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, "కన్‌స్ట్రక్షన్") సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారి నుండి 8-8-1959 మధ్యాహ్నం 12-0 గం॥ వరకు పనిచేయు రోజులలో పొందవచ్చును.

18 వ సంయుక్తవారము.

"అప్పులన్నీ వసూలు చేశానన్నావ్! మరి డబ్బు కొట్టిద్దినానే? వుందే?"
"నీపేరు ధర్మయ్యకదూ! అందుకే ధర్మవడ్డీ పుచ్చుకున్నాను మామయ్యా!"

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు వారి

ఇల్లరికం

నాగేశ్వరరావు, జమున, గిరిజ, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి, ఆర్. నాగేశ్వరరావు

దర్శకత్వం: టి. ప్రకాశరావు ప్రొడ్యూసర్: ఎ. వి. సుబ్బారావు

తమిళ్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: 2-15, 6-0, 9-30 గం॥

నవయుగ రిలీజ్.

(Trupix)

4 వ సంయుక్త వారము.

"ప్యార్ బగానేవాలా నీంద్ చురానే వాలా"
"పట్టా నోట్ కరో"
"ఇమ్క్కా ఖూత్ ఫడా"
మీరు ఇదివరలో చూడని మైపులకరించు హెలెన్ నృత్యాలు.

నిషాత్ ఫిల్మ్స్

* జరబచ్ కే *

తా॥ జానీవాకర్, నందా, సురేష్, టానీవాకర్, షమ్మి & మురాద్.

దీపక్ మహల్ & ప్యారడైజ్

హైదరాబాద్. (వర్కండిషన్డు) సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

శ్రీ బాలాజీ పిక్చర్సు విడుదల.

(NIMA)

మళ్ళీ ఎన్నికలు

[1వ పేజీ తరువాయి]

పరిష్కరించడం మినహా మరోమార్గం లేదన్నారు.

ప్రతిపక్షాలు రాష్ట్రంలోని పరిపాలనను స్తంభింప జేయాలనుకొంటున్నవనీ, భారత పరిపాలనా వ్యవస్థలో రాష్ట్ర పరిపాలన ఒక భాగంగనుక అది ప్రధాని నెహ్రూకు కూడ నష్టకరమేననీ ఆయనన్నారు. కేంద్ర ప్రభుత్వం యిట్టి ఆందోళనను సాగనివ్వడం శోచనీయమన్నారు.

అంతకుముందు శ్రీ జ్యోతిబాసు [బెంగాల్], ఎం- ఎస్- గోవిందన్ నాయర్ ప్రభృతులు ప్రసంగించారు.

మునిసిపల్ ఎన్నికల వాయిదా

వచ్చే నెలలో జరగవలసియున్న మునిసిపల్ ఎన్నికలు కాల నిర్ణయం లేకుండా వాయిదాపడినవి.

కేరళ మునిసిపల్ అధ్యక్షుల చాంబర్ అభ్యర్థనపై వాయిదా వేయబడినట్లు కేరళ ప్రభుత్వం ప్రకటించినది.

నేటి రాత్రి

ప్రతిచోట నూతన రికార్డులను నెలకొల్పుచున్న సంగీతమయ చిత్రం.

రవికళా చిత్రావారి

రాణి రూప్ మతి

తా॥ నిర్మలరాయ్, భారత్‌భూషణ్, పద్మిని ఛౌకర్, అమర్‌నాథ్, బి ఎమ్. వ్యాస్, ఉల్హాస్.

సంగీతం శ్రీ దర్శకత్వం: ఎస్. ఎన్. త్రిపాఠి.

లిరిక్స్: భారత్ వ్యాస్.

ఒకే పర్యాయము:

అశోక్ మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

షీష్ మహల్

అమీర్ పేట్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ ప్రతిరోజు ఉ॥ 10 నుండి 12 గం॥ వరకు హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

(Trupix)

4 వ సంయుక్త వారము

ఏకగ్రీవముగా పొగడుచున్న ఉత్తమ చిత్రము.

బిమల్‌రాయ్ ప్రొడక్షన్సు వారి

* సుజాత *



తా॥ * నూతన్, * సునిల్‌దత్, *శశికళ:

దర్శకత్వం: బిమల్‌రాయ్, సగీత: ఎస్. డి. బర్మన్.

జమ్‌ఖుద్ మహల్ హైదరాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

నేడు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30 గం॥

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

(Nima) డిస్ట్రిబ్యూటర్స్ రషీద్ మెహతా అండ్ కంపెని విడుదల.

శ్రీ తానుపిళ్లై ప్రాసిక్యూషను

కేరళ ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ పట్టంతానుపిళ్లై గత నెల 12 వ తేదీన చేసిన ఒక ప్రసంగానికి గాను అయనపై ప్రజా రక్షణచట్టం క్రింద ప్రాసిక్యూషన్ తేబడుతుందని అధికారికంగా ప్రకటించ బడింది- ఆ చట్టం క్రింద కేరళ విమోచన సమరసమితి వాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్‌పై లోగడనే ఛార్జిషీటు పెట్టబడింది-

ధేబర్-శంకర్ చర్చలు

ప్రస్తుతం మధురజిల్లా గాంధీగ్రామంలోగల కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ ధేబర్‌తో నిన్న యిక్కడికివచ్చిన కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ సుదీర్ఘచర్చలు జరిపారు. ఆతరువాత శంకర్ నిన్న రాత్రే తిరువేంద్రమ్‌కు బయలు దేరారు.

రాష్ట్రంలో ఆందోళన

నిన్న కేరళరాష్ట్రమంతా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలవద్ద పికెటింగ్ జరిగింది- చాలమంది అరెస్టయినారు. 32 గురు న్యాయవాదులు కూడ జైలు శిక్షకు గురిఅయినారు. క్విలన్ మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ కె. కేశవన్‌కూడ నిన్న పికెటింగ్‌లో పాల్గొన్నారు.

శ్రీమతి రేణు చక్రవర్తి ఎం-పి- [కమ్యూనిస్టు] నిన్న మధురలో ఒక ఇంటర్వ్యూలో మళ్ళీ ఎన్నికలు జరగాలనడం కేంద్ర జోక్యం క్రిందికే వస్తుందన్నారు.

కేరళ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ కార్యకర్తలు తొలిసారిగా నిన్న ఆందోళనలో పాల్గొన్నారు-

త్రివేంద్రం మునిసిపల్ కార్పొరేషన్‌లోని కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ సి-ఆర్. దాస్‌ను నిన్న "ముగ్గురు కమ్యూనిస్టులు" హత్య చేయబోగా ఆయన తప్పించుకొన్నారట.

నిన్న అలెప్పీలో జరిగిన బెత్తాల ప్రయోగంలో ఒక విద్యార్థిగాయపడినట్లు ప్రభుత్వం ప్రకటించింది. 15గురు గాయపడినట్లు విమోచనసమితి ప్రకటించింది.

కేరళలో పరిస్థితిని రాష్ట్రపతికి ప్రధానికి హోంమంత్రికి వివరించి చెప్పడానికి ముగ్గురు సభ్యులుగల ప్రముఖ కేరళ న్యాయవాదుల ప్రతినిధివర్గం నిన్న ఢిల్లీకి బయలుదేరింది-

అది ప్రజోద్యమమే

మద్రాసులో తానుపిళ్లై

మద్రాసు, జులై 17: త్రివేంద్రం నుండి ఢిల్లీ వెడుతూ నిన్న ఇక్కడకు వచ్చిన కేరళ ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ పట్టం తానుపిళ్లై కేరళలో నిది గొప్ప ప్రజోద్యమమన్నారు. కమ్యూనిస్టుప్రభుత్వందుష్పరిపాలనతో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయింది.

బెదిరింపులతో ఉద్యమం తగ్గలేదు

కలకత్తాలో గోవిందమీనన్

కలకత్తా, జులై 17: కేరళమాజీ ముఖ్యమంత్రి శ్రీ పి- గోవిందమీనన్ యిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ కమ్యూనిస్టుపార్టీ బెదిరింపులకు లొంగక కేరళలో ప్రభుత్వానికి వ్యతిరేకముగా మహోద్యమం సాగుతున్నదని అన్నారు. నాలుగు జిల్లాలలో చాల మంది చనిపోయారు. లాఠీఛార్జీలకు వందలాదిమంది గాయపడినారు. 80 వేల మంది అరెస్టయినారు. 4 వేల మందికి శిక్షలు పడినవి.

శ్రీ మీనన్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి-సి- రాయ్‌ని కూడ కలిశారు.

రాకపోకలు

ఆయుర్వేదబోర్డు అధ్యక్షుడు డా॥ ఆచంట లక్ష్మీపతి జులై 20 వ తేదీ ఉదయం 11 గంటలకు నిజామియా యునాని ఆసుపత్రివద్ద జరిగేబోర్డు సమావేశంలో పాల్గొనుటకు నిమిత్తం నిన్న హైదరాబాద్ వచ్చారు.

... ...

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి జులై 20 వ తేదీన వరంగల్ వెళ్ళి ప్రధాని నెహ్రూ రాకసందర్భంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తారు. ఆరోజు సాయింత్రం వరంగల్ వెళ్ళి మరునాడు ఉదయం ఆయన హైదరాబాద్ తిరిగివస్తారు.

... ...

కెనరా పారిశ్రామిక, బ్యాంకింగ్ సిండికేట్ మేనేజింగ్ డైరక్టర్ డా॥ టి. ఎం. ఏ. పాయ్ నగరానికి వచ్చారు.

పారిశ్రామిక వివాదం

సత్తెనపల్లి శ్రీ లక్ష్మీజిన్, ఆయిల్ మిల్స్ యజమానులకూ, పనివారలకూ మధ్య 18 మంది పనివారలు ఉద్యోగంనుంచి తొలగించబడిన విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారం నిమిత్తం గుంటూరులోని కార్మికుల న్యాయస్థానానికి నివేదించబడినది.

సహకారశాఖ మంత్రి శ్రీమెహదీ నవాజ్‌జంగ్ 23-7-59 తేదీ రాత్రి 9-15 గంటలకు విజయవాడకు బయలుదేరుతారు. అచ్చటినుంచి చీరాలకు వెళుతారు. చీరాల సహకార నూలు మిల్లుకు పునాదిరాయి వేయడానికి జూలై 25 తేదీన వస్తున్న ప్రధాన మంత్రితో వారు స్వాగతమిస్తారు. జులై 26వతేదీ ఉ- 5 గం. లకు హైదరాబాదు తిరిగివస్తారు.

జూలై 27వతేదీ సా. 3 గంటలకు విమానంలో బెంగుళూరుకు బయలుదేరతారు. మైసూరులో జరుగు సహకారమంత్రుల సమావేశంలో పాల్గొని ఆగస్టు 2వతేదీ మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాదు తిరిగివస్తారు.

వెనుకబడిన తరగతుల వారికి రాయల్టీలు

"విముక్తజాతుల"తో సహా నిమ్నజాతులు, నిమ్నతెగలు, వెనుకబడిన తరగతులకుచెందిన వ్యక్తులుగానీ లేదా వీటికి సంబంధించిన సంఘాలుగాని దిగువవిషయాలలో ప్రభుత్వానికి, రెవెన్యూ బోర్డుకూ, లేక ఎవరయినా పట్టికుఅధికారులకు పెట్టుకునే దరఖాస్తులపై లేక విటిపన్‌లపై, 1956ఆంధ్ర కోర్టుఫీజు, వ్యాజ్యముల వాయిదా చట్టం క్రింద విధింపదగిన ఫీజు ఆంధ్రప్రదేశ్ మొత్తంలో రెమిషన్ ఇవ్వబడినదని తెలియజేయడమవుతున్నది-

1. నివేశన స్థలాలకయి ఉచితంగా భూమి మంజూరీ.
2. ఉపకార వేతనాలు, ఇతర విద్యాసౌకర్యాల మంజూరీ.
3. ఆర్థికసహాయం మంజూరీ.
4. ప్రైవేటు హాస్టళ్ళకు సబ్సిడీల మంజూరీ.
5. వారి ఆర్థిక లేక సాంఘిక పరిస్థితి అభివృద్ధికి అవసరమయినచర్యలు- కోర్టులు, జైళ్ళు, వ్యాయశాఖ మంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడు 1959 జులై 20వ తేదీ సా. 3 గంటలకు నర్సాపూర్, తణుకు, టి-గూడెం, గుండుగొలను, ఏలూరు, విజయవాడ, సూర్యాపేటలలో పర్యటింపడానికి జైలుదేరుతారు. జులై 21వతేదీ మధ్యాహ్నం 12-15 గంటలకు హైదరాబాదు తిరిగివస్తారు.

శ్రీ మురార్జీ దేశాయ్

కారు ప్రమాదంలో గాయాలు లేకుండా బయటపడిన వైనం

బొంబాయి, జులై 17

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న బొంబాయిలో తన కారు బోల్తాపడిన ప్రమాదంలోగాయపడకుండా తప్పించుకొన్నారు- కారు బాగా దెబ్బతినిపోయింది-కాని కారులోని వారెవరూ గాయపడలేదు.

వెండిబంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం 4890

హైదరాబాదు,	జులై 15
బంగారం	117-50
ఆర్నోక్ చిపులు	118-0
వరసు	79-0
వెండి 100 తు.	194-0
చిల్లర తులికి	1-15-6

రాష్ట్ర వార్తలు

తాండూరు

ప్రభుత్వ శాఖలన్నీ సమష్టిగా ప్రణాళికా సప్తాహాన్ని జరుపుకొన్నవి. ఉత్సవాలు రెండు రోజులపాటు జరిగినవి. జులై 18వ తేదీన రెండు గంటలపాటు పట్టణమంతా మైలు పొడవు ఊరేగింపు తీయబడింది. సాయంత్రం జరిగిన బహిరంగసభలో బ్లాక్ ఉద్యోగులు, అనధికారులు ప్రణాళికాలక్ష్యాల్ని గురించి ప్రసంగించారు. జులై 14న స్థానిక ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

జహీరాబాద్

మహ్మద్ సలీం అనే భువనగిరికి చెందిన కుంటి వ్యక్తి జులై 14న 72 గంటల నిర్విరామ సైక్లింగ్‌నుహోర్‌లో నిర్వహించారు. అధికార, అనధికార ప్రముఖులు అతనిని అభినందిస్తూ పర్సును బహూకరించారు.

నల్లగొండ

ప్రణాళికా వారోత్సవాల కమిటీ పంచవర్ష ప్రణాళికపై ఒక గోష్ఠిని ఏర్పాటుచేసింది. నాగార్జున కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జె. సి- కామేశ్వరరావు గోష్ఠిని ప్రారంభించారు శ్రీ పి-వి రంగారావు అధ్యక్షత వహించారు. శ్రీ జి-డి- కురేపీ, విశ్వనారాయణ, ఎం-కె చిన్న వెంకట రామారావు, ఎ రాజారెడ్డి, నీలకంఠం, సి-వి వరసింహారెడ్డిగారలు ప్రసంగించారు.

ప్రణాళికా సప్తాహం సందర్భంగా నల్లగొండ బహుళార్థక ఉన్నత పాఠశాలలో ఒహిరంగసభ జరిగింది. సెషన్స్ జడ్జి శ్రీ విఠల్‌రావు అధ్యక్షత వహించారు.

కరీంనగరం

కరీంనగరానికి చెందిన 12 గురు న్యాయవాదులు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధానినెహ్రూలకు ఒక విజ్ఞప్తినిచేస్తూ కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకోవాలనే కాంగ్రెస్ పార్టీ పలహాకు లొంగిపోవదని కోరారు. ప్రధాని నెహ్రూ తన అనుచరులు కేరళలో హింసాత్మకమైన ఆందోళనను జరుపుతుంటే సహించడం శోచనీయమని వారు పేర్కొన్నారు.

విజయవాడ

విజయవాడబార్ అసోసియేషన్‌కు చెందిన 79 మంది ఒక సంయుక్త ప్రకటనలో కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గం రాజీనామా యివ్వాలంటూ సాగుతున్న ఆందోళనను బలపరిచారు. రాజ్యాంగంలోని 356 ఆర్టికిల్ క్రింద చర్యతీసుకొని కేరళ ప్రజలకు విముక్తిని కలిగించవలసిందిగా వారు రాష్ట్రపతిని కోరారు.

శ్రీకాకుళం

శ్రీకాకుళం కలక్టర్ శ్రీ హాసిం అలీఖాన్ గత ఆదివారం వాడికక్కడ ప్రణాళికా సప్తాహానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రజలు కష్టించి పనిచేసి అభివృద్ధి కార్యక్రమాల్ని సత్వరం అమలు జరపడానికి దోహదం చేయవలసిందిగా కోరారు. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహదొర, (ఎం-ఎల్-ఏ) అధ్యక్షత వహించారు. శ్రీ ఎం-వి-ఎస్- సుబ్రహ్మణ్యం, బి.ఎస్- శాస్త్రి, పసగాడ సూర్యనారాయణ, కె.వి-సుబ్బారావు ప్రసంగించారు-

నగర వార్తలు

(రెండవపేజీ తరువాయి)

మహంకాళి జాతర

మహంకాళిజాతర 51వ వార్షికోత్సవం జులై 24నుండి ఆగస్టు3వరకూ హైదరాబాద్ లాల్‌దర్వాజావద్ద జరుగును. ఈ సందర్భంలో మా మూలు పూజతోపాటు శిశువ్రదర్శనం, ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు, స్త్రీలకు చరఖావడికే పోటీలు జరుగును.

సారస్వత పరిషత్తు పరీక్షలు

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షా కార్యదర్శిగారు ఇట్లు ప్రకటించుచున్నారు.

"పరిషత్తు పరీక్షలు యీ నెల 19, 20, 21 ఆది, సోమ, మంగళ వారములలో జరుగును ఉదయం 10 గంటలనుండి 1 వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 వరకు ప్రతిరోజు రెండు ప్రశ్న పత్రములు ఉండును.

జంటనగరాల పరీక్షార్థులు తమ అనుమతి పత్రములను ప్రధాన కార్యాలయమునుండి పొందవలసి ఉండును- పరీక్షా కేంద్రము చాదర్‌ఘాట్ కాలేజి ఏర్పాటు చేయనయినది.

సంక్షిప్తవార్తలు

యువజన కాంగ్రెసు

న్యూఢిల్లీ, జులై 17: కేరళ పరిస్థితిని ఎ.ఐ.సి.సి కి వివరించే నిమిత్తం యువజన కాంగ్రెసు ప్రతినిధివర్గం న్యూఢిల్లీవచ్చింది. అందులో శ్రీ కానుపటేల్ [గుజరాత్], శ్రీ కె. వెంకటరామారెడ్డి [హైదరాబాద్] ఉన్నారు. వారు కేరళలో 21 ప్రాంతాలలో పర్యటించి ఢిల్లీ చేరారు.

సమితిలో భారత తీర్మానం

న్యూయార్క్, జులై 17: దక్షిణాఫ్రికాలో జాతివివక్షత విధానంపై వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశంలో భారతదేశం మరి 18 దేశాలు ఒక మెమోరాండంను సమర్పిస్తాయి.

దోపిడి దొంగ హత్య

గ్వాలియర్, జులై 17: మొరీనా జిల్లా నాగ్రా గ్రామంలో లఖాసింగ్ మేనల్లుడైన ప్రముఖ దోపిడి దొంగ హవల్దార్ సింగ్‌ను పోలీసులు చాల్చి చంపారు.

టిబెట్ కాందిశీకులు

ముస్సోరీ, జులై 17: దలైలామా నిన్న భారతదేశంలోని 18 వేల మంది కాందిశీకుల పునరావాస సమస్యల్ని కేంద్ర టిబెట్ సహాయ సంఘంతో గంటసేపు చర్చించారు.

న్యాసాలాండ్‌కు స్వాతంత్ర్యం

లండన్, జులై 17: న్యాసాలాండ్ శాసన పరిషత్తు సభ్యుడు కన్యామా చీమి న్యాసాలాండ్‌కు వెంటనే స్వాతంత్ర్యాన్ని యివ్వాలని విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

వార్సాలో శ్రీ అయ్యంగార్

వార్సా, జులై 17: లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నాయకత్వంలో పర్యటిస్తున్న భారత పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం నిన్న విమానంలో యిక్కడికి వచ్చి పార్లమెంటు భవనం తదితర ప్రదేశాలను చూశారు.

పెక్సుపైల్ పరిశ్రమ

బొంబాయి, జులై 17: బొంబాయిరాష్ట్రంలో పెక్సుపైల్ పరిశ్రమ పునరుద్ధరణకు బొంబాయి ప్రభుత్వం ఒక విస్తృత పథకాన్ని రూపొందించినదని బొంబాయి కార్మిక మంత్రి శ్రీ శాంతిలాల్ షా ప్రకటించారు.

ఉభయ జర్మనీలలో విషప్రచారం

నిరోధించడానికి ఐక్యరాజ్యసమితిని కోరాలని

పశ్చిమరాజ్యాల సూచన: సోవియటు నిరాకరణ

జెనీవా, జులై 17

విదేశాంగ మంత్రుల బహిరంగసమావేశం నేడు జరగదని నిన్న అధికారరీత్యా ప్రకటించబడింది- పరస్పర అంగీకారంతో తరువాతి సమావేశం ఎప్పుడు జరగాలో నిర్ణయించ బడుతుంది పశ్చిమ, తూర్పు బెర్లిన్‌లలోని విషప్రచారాన్ని నిరోధించడానికి ఐక్యరాజ్య సమితిని కోరాలని నిన్న పశ్చిమరాజ్యాలు ప్రతిపాదించగా, రష్యా నిరాకరించినది-

ఐక్యరాజ్య సమితిని కోరేముందు రష్యా స్వేచ్ఛా నగరం కావడానికి పశ్చిమరాజ్యాలు అంగీకరించాలని సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో ప్రకటించారు- బెర్లిన్ అంతర్జాతీయ కంట్రోలుకు తమ ప్రభుత్వం వ్యతిరేకమని తూర్పుజర్మనీ ప్రతినిధివర్గం నాయకుడు డా॥ లోథర్ బాల్జు అన్నారు.

నిన్న మూడున్నర గంటలపాటు జరిగిన బహిరంగ సమావేశంలో సమితిని కోరాలనే ప్రతిపాదనను అమెరికా విదేశాంగమంత్రి హెర్టర్ తెచ్చారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ సోవియట్, పశ్చిమరాజ్యాల వైఖరుల్ని వివరించి, ఒప్పందం ఉండదనే అర్థం తీయరాదన్నారు-

బెర్లిన్ విషయమై 1948, 1949 కంటె తీవ్రమయిన కలతలు ఏర్పడవచ్చునని హెర్టర్ హెచ్చరించారు-

బెర్లిన్‌పై సంధి విషయమై తన ప్రతిపాదనపై పశ్చిమ రాజ్యాలు సూచించిన మార్పుల్ని పరిశీలించడానికి తాను సిద్ధమేనని గ్రోమికో అన్నారు-

సంక్షిప్తవార్తలు

యువజన కాంగ్రెసు

న్యూఢిల్లీ, జులై 17: కేరళ పరిస్థితిని ఎ.ఐ.సి.సి కి వివరించే నిమిత్తం యువజన కాంగ్రెసు ప్రతినిధివర్గం న్యూఢిల్లీవచ్చింది. అందులో శ్రీ కానుపటేల్ [గుజరాత్], శ్రీ కె. వెంకటరామారెడ్డి [హైదరాబాద్] ఉన్నారు. వారు కేరళలో 21 ప్రాంతాలలో పర్యటించి ఢిల్లీ చేరారు.

సమితిలో భారత తీర్మానం

న్యూయార్క్, జులై 17: దక్షిణాఫ్రికాలో జాతివివక్షత విధానంపై వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశంలో భారతదేశం మరి 18 దేశాలు ఒక మెమోరాండంను సమర్పిస్తాయి.

దోపిడి దొంగ హత్య

గ్వాలియర్, జులై 17: మొరీనా జిల్లా నాగ్రా గ్రామంలో లఖాసింగ్ మేనల్లుడైన ప్రముఖ దోపిడి దొంగ హవల్దార్ సింగ్‌ను పోలీసులు చాల్చి చంపారు.

టిబెట్ కాందిశీకులు

ముస్సోరీ, జులై 17: దలైలామా నిన్న భారతదేశంలోని 18 వేల మంది కాందిశీకుల పునరావాస సమస్యల్ని కేంద్ర టిబెట్ సహాయ సంఘంతో గంటసేపు చర్చించారు.

న్యాసాలాండ్‌కు స్వాతంత్ర్యం

లండన్, జులై 17: న్యాసాలాండ్ శాసన పరిషత్తు సభ్యుడు కన్యామా చీమి న్యాసాలాండ్‌కు వెంటనే స్వాతంత్ర్యాన్ని యివ్వాలని విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

వార్సాలో శ్రీ అయ్యంగార్

వార్సా, జులై 17: లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నాయకత్వంలో పర్యటిస్తున్న భారత పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం నిన్న విమానంలో యిక్కడికి వచ్చి పార్లమెంటు భవనం తదితర ప్రదేశాలను చూశారు.

పెక్సుపైల్ పరిశ్రమ

బొంబాయి, జులై 17: బొంబాయిరాష్ట్రంలో పెక్సుపైల్ పరిశ్రమ పునరుద్ధరణకు బొంబాయి ప్రభుత్వం ఒక విస్తృత పథకాన్ని రూపొందించినదని బొంబాయి కార్మిక మంత్రి శ్రీ శాంతిలాల్ షా ప్రకటించారు.

ప్రజాశిక్షా నిర్వహణ

[1 వ పేజీ తరువాయి]

పదమూడు సంవత్సరాల్లో ఎంతో అనన్య సామాన్యమైన అభివృద్ధిని సాధించామని, ఇన్ని సంవత్సరాలలో ఇంత అభివృద్ధిని సాధించిన దేశం ప్రపంచంలో ఎక్కడా లేదనీ. కాని మనం ఇంకా ముందుకు పోవాలనీ, దానికి ప్రజల సహకారం కృషి కావాలనీ అత్యవసరమనీ అన్నారు.

శ్రీ ఎం- పావయ్య చౌదరి [ఎం-ఎల్.ఏ.] మాట్లాడుతూ, ప్రణాళికా సంబంధమైన ప్రచారంఉంటే తప్ప ప్రజలలో కొంతవరకైనా చైతన్యం ఏర్పడదని అన్నారు.

అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనాలు జరిగినవి. వందన సమర్పణతో సభ ముగిసింది.

కమర్షియల్ సంస్థలు

గుంటూరు కేంద్రంలోని కమర్షియల్ సంస్థల సంఘ సభ్యులు శ్రీ కె. వి. సుబ్బారావు అధ్యక్షతన శ్రీ లక్ష్మీ కామర్సు ఇన్‌స్టిట్యూట్‌లో సమావేశమై గుంటూరు కేంద్రంలో 1959 ఏప్రిల్‌లో జరిగిన టైప్‌రైటింగ్ హైయ్యర్ గ్రేడ్ పరీక్షా సంబంధమైన తక్కువ ఫలితాలను గురించి తీవ్రంగా నిరసించారు. 92 మంది పరీక్షలకు హాజరయితే 4 గురు మాత్రమే ఉత్తీర్ణులయినారనీ. ఇక లోయరు గ్రేడు పరీక్షలో 305 మంది పరీక్షలకు కూర్చుంటే 65 మంది ఉత్తీర్ణులయ్యినా, ఇంత తక్కువ మందిని ప్యాసు చేయటంలో ప్రభుత్వోద్దేశం దురూహ్యంగా ఉన్నదనీ సాంకేతిక విద్యా ముఖ్యంగా టైపురైటింగ్ యోగ్యతలుగల వారు ఈ నాడు అత్యధికంగా అవసరమన్న సంగతి దృష్ట్యా గూడా ప్రభుత్వం ఈప్యాసుల విషయంలో అవలంబిస్తున్న విధానం చాలా విచారకరంగా ఉన్నదనీ, పలువురు సభ్యులు మాట్లాడుతూ అన్నారు.

వెనుకబడిన తరగతుల హాస్టల్

వేసవి సెలవుల అనంతరం ఆంధ్ర రాష్ట్రం వెనుకబడినతరగతుల వారి హాస్టలు తిరిగి తెరువబడినది. ప్రస్తుతం ఇందులో 50 మంది కాలేజి విద్యార్థులకు వసతి కల్పింపబడినది. ఈ హాస్టలు ఇప్పటికి పది సంవత్సరాల నుండి నిర్వహింపబడుతున్నది- శ్రీ జె బి. ఎక్. రావు ప్రిన్సిపాల్ జనతాకాలేజి -ఈ హాస్టల్ మేనేజిమెంటుకమిటీకి కార్యదర్శిగా ఉంటున్నారు.

ప్రభుత్వంవారు ఇచ్చే సబ్సిడీ ఈ హాస్టలు నిర్వహణకు సరిపోవటంలేదని పరిఅయిన సబ్సిడీఇచ్చి ఇంకను అధిక సంఖ్యాకులయిన విద్యార్థులకు ఇచ్చట వసతిసౌకర్యం కల్పించులాగున ప్రభుత్వం అవకాశంగల్గించవలెనని హాస్టలు నిర్వహణ సంఘంవారు అంటున్నారు

కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ

కార్మికుల సమ్మె

హైదరాబాద్, జులై 17

కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీలోని 800 కార్మికుల జైఠాయింపు సమ్మె ప్రారంభింపబడి నేటికి ఐదవ రోజు.

సవరణలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్,

ఫోన్ 4412.

హైదరాబాద్, జులై 15

వల్లా ఒక్కంటికి	1ప0	శేర్లు
దొడ్డుబియ్యం	64-0-0	65-0-0
సెంబర్లు కొ॥	65-0-0	66-8-0
పొంబర్లు పా॥	74-0-0	75-0-0
కొత్తసాంబార్లు	70-0-0	78-8-0
నూకలు	88-0-0	46-0-0
వరంగల్ పొం॥ పా॥	75-0-0	78-0-0
కందులుపెద్దవి కొ॥	62-0-0	65-0-0
కందులుచిన్నవి కొ॥	50-0-0	52-0-0
మినుములు	55-0-0	57-0-0
సెనగలు కొ॥	46-0-0	47-8-0
తెల్లం	64-0-0	69-0-0
పెసళ్ళు కొ॥	56-0-0	66-0-0
తెల్లజొన్నలు	45-0-0	47-8-0
పచ్చజొన్నలు	40-0-0	42-0-0
మిరపకాయలు	280-0-0	265-0-0
పసుపు	80-0-0	88-0-0
వుల్లిగడ్డ కొ॥	15-0-0	19-0-0
చింతపండు కొ॥	180-0-0	150-0-0
నల్లపులవలు		40-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
పెద్ద కందిపప్పు	88-0-0	90-0-0
చిన్న కందిపప్పు	80-0-0	82-0-0
పెసరపప్పు	53-0-0	57-0-0
పెసరపప్పు	80-0-0	90-0-0
మినుపపప్పు	72-0-0	75-0-0
అంకపిండి	67-0-0	69-0-0
అముదాలు		66- -0
12 శేర్ల మణుగు		
అల్లం	16-0-0	18-0-0
యెల్లిగడ్డ	8-0-0	10-0-0
పల్కునూనె		18-2-0
ఆలగడ్డలు	7-0-0	7-8-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

సవరణ

జులై 12 వ తేది గోలకొండ పత్రిక 4 వ పేజీలో ఆంధ్రప్రదేశ్ ద్వితీయ ప్రజాశిక సప్తాహ ప్రత్యేకానుబంధం ప్రధాన శీర్షిక క్రింద మొదటి రెండు కాలములలో గల ద్వితీయ, తృతీయ ప్రజాశికలలో అదనంగా ఆహార ధాన్యాల ఉత్పత్తికై మన సాధనాలు అను శీర్షిక క్రింద గల పట్టికలో యిచ్చిన సంఖ్యల మధ్య గల కామాలను దశాంశ బిందువులుగాను, వాటి క్రింద వున్న మొత్తములు 16,494 మరియు 24,191 లను 16.494 మరియు 24.191 లుగా చదువుకోగలరని పాఠకులను కోరుచున్నాము.

ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ సర్వోదయ సమ్మేళనం

ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ సర్వోదయ సమ్మేళనం 1959 ఆగస్టు 16, 17, 18 తేదీలలో పాదవామందిర్, బొల్లారం-సికింద్రాబాదునందుజరుగనున్నది- ఈ సందర్భంలో మొత్తం ప్రదేశ్‌లోని వివిధ నిర్మాణ సంస్థలకు సంబంధించిన కార్యకర్తలు సమ్మేళనంలో పాల్గొనగలరు.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ కూడ సమ్మేళనములో పాల్గొనునున్నారు- సమ్మేళనములో పాల్గొనుటకయి వచ్చిన వివిధ నిర్మాణ సంస్థల కార్యకర్తలందరికి స్వాగత సమితి పక్షమునుండి ఉచితభోజన వసతులు ఏర్పాటు చేయబడును.

ప్రకటన నెం. 1:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్, సాంకేతిక విద్యాశాఖ

ఆంధ్ర పాలిటెక్నిక్ కాకినాడలో సర్టిఫికెట్ కోర్సుకు ప్రవేశములు

1959-60 సంవత్సరమునకు ఆంధ్ర పాలిటెక్నిక్ కాకినాడ అనుబంధించబడిన ఇండస్ట్రియల్ స్కూల్‌లో క్రాఫ్ట్సుమన్ షిప్‌లోని దిగువ సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశముకోరకు అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కోర్సుపేరు.	కాలము.
1 ఆటో సర్వీసింగ్	2 సంవత్సరములు.
2 అర్క్ & గ్యాస్ వెల్డింగ్	
3 ఎలక్ట్రిక్ వైరింగ్	
4 చేనేత పరిశ్రమ	
5 వడ్రంగము & క్యాబినెట్ మేకింగ్	3 సంవత్సరములు.
6 జనరల్ మెకానిక్సు	
7 ఫిటరీస్	

విద్యా యోగ్యతలు:-

(1) పైన పేర్కొనబడినవాటిలో 1 నుండి 6 వరకుగల కోర్సులకు మూడవ ఫారము లేక 8 వ తరగతి ప్యాసయి యుండవలెను.

(2) 7 వ అంశపు కోర్సుకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు పూర్వపు 6 వ తరగతి ప్యాసయి యుండవలెను.

కనీస వయస్సు:-

అభ్యర్థులు 1-7-1959 కి 14 సంవత్సరముల వయస్సు పూర్తి చేసియు మరియు అదేతేదికి 21సంవత్సరములు పూర్తిచేయకయునుండవలెను. గరి